సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 01 ఆగస్టు, 2025 | సంపుటి : 04 / సంచిక : 180/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఏపీ రైతులకు బంగారం లాంటి వార్త చెప్పిన ప్రభుత్వం.. ఆ వడ్డీ మాఫీ



మరోసారి గిరిజనుల పట్ల ప్రేమ చాటుకున్న

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్!

- పలు గిరిజన గ్రామాల్లో సందర్శించి వారితో మమేకమయ్యారు
- గిరిజనుల కష్టాలు తెలుసుకొని చలించిపోయారు
- పలు గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల నిర్మాణం పూర్తిచేశారు
- పవన్ తమ పట్ల చూపిన ప్రేమకు ఫిదా అయ్యారు
- పలువురు అధికారులు అకస్మాత్తుగా తమ గ్రామాలకు వచ్చారు
- గిరిజనులు ఆ అధికారులను అమాయకంగా చూస్తూ ఉండిపోయారు

2

## జగన్ నెల్లూరు పర్యటనలో తోపులాట..

### కానిస్టేబుల్‌కు గాయాలు

నగరంలోకి ప్రవేశించినప్పటి నుంచే జగన్ రెచ్చగొడుతూ తన వెనుకే రావాలి

కాన్వాయ్ నుంచి కార్యకర్తలకు పిలుపునివ్వడంతో వారు పరుగులు తీశారు

పోలీసులు వారిస్తున్నా జగన్ మాత్రం రండి.. రండి.. అని పిలవడంతో తోపులాట

పోలీసులు పెట్టిన బారికేడ్లను కార్యకర్తలు పక్కకు నెట్టి ఒక్కసారిగా ముందుకెళ్లారు

తోపులాటలో కానిస్టేబుల్‌పై వైకాపా కార్యకర్తలు పడిపోవడంతో ఆయన చేయి విరిగింది

మాలకొండయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

## సింగపూర్ పర్యటనతో రూ.45 వేల కోట్ల..

# పెట్టుబడులు..!!

సింగపూర్ పర్యటన విజయవంతమైంది : మంత్రి నారా లోకేశ్


సింగపూర్ పర్యటన విజయవంతమైంది : మంత్రి నారా లోకేశ్

- ఐదేళ్లలో రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి
- తాము ఎంవోయూలు చేయట్లేదని, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నాం
- పెట్టుబడులు పెట్టాలని జూమ్‌కాల్ ద్వారా ఆర్సెల్లార్ మిత్తల్‌ను ఆహ్వానం
- దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నాం
- 2019-24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు
- అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది
- ఆ దేశ ప్రభుత్వం చెప్పే మాటలు వినకుండా గత ప్రభుత్వం ఒప్పందాలను రద్దు చేసింది
- పారదర్శకతలో సింగపూర్ అగ్రస్థానంలో ఉంటుంది
- అలాంటి దేశంపై అవినీతి ముద్ర వేశారు...
- అమర్‌రాజా, లులు సహా పలు కంపెనీలను జగన్ తరిమేశారు
- ఐటీ పటంలో విశాఖను పెట్టాలని నిర్ణయించుకున్నాం..: మంత్రి నారా లోకేశ్
- హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం...
- పెట్టుబడులు రాకుండా ఈ-మెయిల్ పంపించారు...
- పెట్టుబడుల కోసం తమిళనాడులో డీఎంకే, ఏఐడీఎంకే కలిసికట్టుగా పనిచేస్తాయి

2లో



**అమరావతి:** సింగపూర్ పర్యటన విజయవంతమైందని, ఐదేళ్లలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. తాము ఎంవోయూలు చేయట్లేదని, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు పెట్టాలని జూమ్‌కాల్ ద్వారా





## ఆగష్టు 15 నుంచి మహిళలకు

# ఉచిత బస్సు ప్రయాణం..!!

- ఫ్రీ టికెట్‌ను మీరూ చూశారా..?
- "స్త్రీ శక్తి" టికెట్లపై ప్రత్యేక ముద్రణ...
- సిబ్బందికి శిక్షణ, సాఫ్ట్‌వేర్ లో మార్పులు
- ఆర్థిక భారం తగ్గించే చొరవ...

మరో ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్దమైంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆగష్టు 15 నుంచి ప్రారంభించనుంది. దానికి సంబంధించిన వివరాలు.. ఫ్రీ టికెట్ గురించి ఇప్పుడు తెలుసుకుందామా. ఈ స్టోరీ ఓసారి చూసేయండి మరి.

సూపర్ సిక్స్‌లో భాగంగా ఒక కీలకమైన పథకాన్ని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ప్రయాణ ఖర్చును తగ్గిస్తూ, ఆర్థిక భారం తక్కువ చేయాలన్న లక్ష్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే పథకాన్ని ప్రారంభించనుంది. దీనికి 'స్త్రీ శక్తి' అనే పేరు

..2వ పేజీలో



ఏపీలో నిరుద్యోగులకు అతిపెద్ద

# గుడ్ న్యూస్..!!

### స్క్రీనింగ్ విధానంలో కీలక మార్పు...

ఈ మార్పులు అమలులోకి వస్తే ప్రతి ఉద్యోగానికి ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు రాయాల్సిన అవసరం లేదు

ఒకే పరీక్ష ఆధారంగా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామక విధానంలో ప్రభుత్వం భారీ మార్పులు చేసింది. ఇకపై ఖాళీలకన్నా 200 రెట్లు ఎక్కువ అభ్యర్థులు ఉన్నప్పుడే స్క్రీనింగ్ టెస్ట్ చేస్తారు. చాలా పోస్టులకు ఒకే మెయిన్స్ పరీక్షతోనే ఎంపిక పూర్తవుతుంది. దీంతో నియామక ప్రక్రియ వేగవంతమవుతుందని, నిరుద్యోగుల ఖర్చుభారం తగ్గుతుందని ప్రభుత్వం ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహించే ఉద్యోగ నియామక ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. నిరుద్యోగులకు ప్రయోజనం కలిగేలా, నియామకాల్లో వేగం పెరిగేలా నూతన మార్గదర్శకాలతో ముందుకొచ్చింది. ఈ సంస్కరణలతో ఇకపై ఉద్యోగాలు తక్కువ సమయంలో భర్తీ అయ్యే అవకాశం ఉండగా, అభ్యర్థులు ఇబ్బందులు పడే పరిస్థితి తగ్గే అవకాశముంది.

**స్క్రీనింగ్ విధానంలో కీలక మార్పు...** ఇప్పటివరకు ఏపీపీఎస్సీ ప్రత్యక్ష నియామకాలలో అభ్యర్థుల

..2వ పేజీలో


## సింగపూర్ పర్యటనతో సీఎం చంద్రబాబు...

# సాధించింది ఏంటీ?

### ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలితమేంటి?

ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలితమేంటి? ఏపీకి ఎంత పెట్టుబడి వస్తుంది? బ్రాండ్ ఇమేజ్ ఎంత పెరిగింది? బలహీనమైన సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయా? పెట్టుబడుల అంచనాలు ఎంతవరకు వెళ్లాయి? దీన్ని రాజకీయంగా మాత్రమే కాకుండా దౌత్య, ఆర్థిక వ్యూహంగా చూస్తే.. ముఖ్యమంత్రి పర్యటనతో రాష్ట్రానికి వచ్చే బెనిఫిట్ ఎంత? ఏపీలో ఇప్పుడు చర్చనీయాంశాలు ఇవే..

- ఏపీకి ఎంత పెట్టుబడి వస్తుంది.. బ్రాండ్ ఇమేజ్ ఎంత పెరిగింది?
- బలహీనమైన సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయా..
- పెట్టుబడుల అంచనాలు ఎంతవరకు వెళ్లాయి...
- అమరావతి అభివృద్ధిలో మళ్లీ భాగస్వామ్యం కావాలని కోరారు
- విశాఖపట్నంలో జరిగే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరు కావాలి
- పరిశ్రమల దృష్టిని ఆకర్షించిన సీఎం బృందం
- అత్యాధునిక మోడల్స్‌పై అధ్యయనం.. రాష్ట్రానికి అమలు ప్రణాళిక
- తెలుగు ప్రజల ఆదరణ.. సీఎం బృందానికి ఘన స్వాగతం, వీడ్కోలు



చంద్రబాబు నాయుడు ఈ పర్యటనలో సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాని లీ సైన్ లూంగ్, వాణిజ్య శాఖ మంత్రి టాన్ సీ లెంగ్, హోం మంత్రి కె. షణ్ముగంలతో ప్రత్యక్షంగా భేటీ అయ్యారు. గత పాలకుల పనితీరు వల్ల దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పటిష్టం చేయాలనే ఉద్దేశంతో సీఎం ఈ చొరవ తీసుకున్నారు. అమరావతి అభివృద్ధిలో మళ్లీ భాగస్వామ్యం కావాలని కోరారు. సింగపూర్ ప్రతినిధులకు గతంలోని లోపాలను వివరించి, కొత్తగా తమ ప్రభుత్వ ఆలోచన, అందుకు చట్టబద్ధమైన కార్యాచరణతో ముందుకెళ్లే సంకల్పాన్ని తెలియజేశారు. నవంబరులో విశాఖపట్నంలో జరిగే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. వారి స్పందన సానుకూలంగా ఉందని ఖచ్చితంగా బలహీనపడ్డ బంధాలు బలోపేతం అయ్యాయని భావిస్తున్నట్టు అధికారులు వివరిస్తున్నారు.


**పరిశ్రమల దృష్టిని ఆకర్షించిన సీఎం బృందం**

అదే సమయంలో

..2వ పేజీలో

# సింగపూర్ పర్యటనతో సీఎం చంద్రబాబు సాధించింది ఏంటీ?

(మొదటిపేజి తరువాయి) పెట్టుబడులు వెంటనే రావని, మనం ఇచ్చిన ప్రణాళికలపై అంచనాలు వేసుకుని భవిష్యత్తులో రాష్ట్రం వైపు ఆసక్తి చూపుతారని, అందుకోసం తాము నిరంతరం వారితో టచ్‌లో ఉంటామని సీఎమ్ఓ వివరిస్తుంది. సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, కేపెల్ కార్పొరేషన్, టీవీఎస్ మోటార్స్, గవర్నమెంట్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, ఎస్ఐఏ ఇంజినీరింగ్, క్యాపిటాల్యాండ్, ఎవర్సెండై, టామ్ సెక్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సమావేశమై ఏపీ పరిస్థితులు, విధానాలను సీఎం బృందం వివరించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, ఫిన్‌టెక్, మారిటైమ్, పట్టణాభివృద్ధి, హౌసింగ్, పోర్టుల అభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉందని వివరించారు. ఈ సమావేశాల ద్వారా రాష్ట్రానికి నూతన పెట్టుబడి అవకాశాల ద్వారాలు తెరుచుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.



**అత్యాధునిక మోడల్స్‌పై అధ్యయనం.. రాష్ట్రానికి అమలు ప్రణాళిక...** పర్యటనలో భాగంగా బిడదారి హౌసింగ్ ప్రాజెక్ట్, జురాంగ్ ఐలాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ వంటి ప్రాజెక్టులను సీఎం బృందం పరిశీలించింది. ఇక్కడి మోడల్స్‌ను రాష్ట్రానికి ఎలా అనుసంధానించాలి? ఏ రంగాల్లో ఈ టెక్నాలజీని ప్రవేశపెట్టాలి? అనే దిశగా ప్రణాళికలు రూపొందించాయి. ముఖ్యంగా స్పోర్ట్స్ స్కూల్ స్థాయిలో కోచింగ్, ఫసిలిటీలపై సీఎం ఆసక్తి చూపారు.

**తెలుగు ప్రజల ఆదరణ.. సీఎం బృందానికి ఘన స్వాగతం, వీడ్కోలు...** సింగపూర్ పర్యటన తొలి రోజునే సౌత్ ఈస్ట్ ఆసియాలోని ఐదు దేశాల తెలుగు డయాస్పోరా ప్రతినిధులు ముఖ్యమంత్రి బృందానికి ఆత్మీయంగా స్వాగతం పలికారు. చివరి రోజున వీడ్కోలు కార్యక్రమంలోనూ తెలుగు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సింగపూర్ భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే టూర్ అంతా సీఎం బృందానికి సహకరించారు. మొత్తంగా ఈ పర్యటన దౌత్యంగా, పెట్టుబడుల పరంగా, బంధాలను పునరుద్ధరించే ప్రయత్నంగా మైలురాయిగా నిలిచినట్లు అధికారులు అంటున్నారు.

# సింగపూర్ పర్యటనతో రూ.45వేల కోట్ల పెట్టుబడులు..!!

(మొదటిపేజి తరువాయి) ఆర్సెల్లార్ మిత్తల్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నట్లు వెల్లడించారు. “2019-24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు. అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది. ఆ దేశ ప్రభుత్వం చెప్పే మాటలు వినకుండా గత ప్రభుత్వం ఒప్పందాలను రద్దు చేసింది. పారదర్శకతలో సింగపూర్ అగ్రస్థానంలో ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్ర వేశారు. అమర్‌రాజా, లులు సహా పలు కంపెనీలను జగన్ తరిమేశారు. కానీ, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, ఏపీకి చంద్రబాబు ఉన్నారు. ఐటీ పటంలో విశాఖను పెట్టాలని నిర్ణయించుకున్నాం.

**హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం...** ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా టీసీఎస్‌కు ఎకరా రూ.99పైసలకే భూమి కేటాయించాం. దీనిపై వైకాపా నేతలు కోర్టుకెళ్లారు. తక్కువ ధరకు భూముల్ని మేం హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం. ఉద్యోగాలు వస్తాయని రూ.99పైసలకే భూములు ఇస్తున్నాం. అందులో తప్పేంటి?వైకాపా తెచ్చిన పెట్టుబడులకంటే మా ప్రభుత్వం 14 నెలల్లో తెచ్చిన పెట్టుబడులే ఎక్కువ.

**పెట్టుబడులు రాకుండా ఈ-మెయిల్ పంపించారు...** ఏపీకి పెట్టుబడులు రాకుండా సింగపూర్ అధికారులకు మురళీ కృష్ణ అనే వ్యక్తి ఈ-మెయిల్ పంపించారు. రేపోమాపో ఏపీలో ప్రభుత్వం మారిపోతుందని అందులో పేర్కొన్నారు. మురళీకృష్ణకు వైకాపా నేతలతో సంబంధాలున్నాయి. పెట్టుబడుల కోసం తమిళనాడులో డీఎంకే, ఏఐడీఎంకే కలిసికట్టుగా పనిచేస్తాయి. ఏపీలో మాత్రం పెట్టుబడులు రాకుండా కంపెనీలకు వైకాపా లేఖ రాస్తుంది. ఇలా లేఖలు పంపితే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారు? ఇలా చేస్తే నష్టపోయేది తెలుగువారే”అని మంత్రి లోకేశ్ అన్నారు.

# ఏపీలో నిరుద్యోగులకు అతిపెద్ద గుడ్ న్యూస్..!!

సంఖ్య 25 వేలు దాటితే స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం అనివార్యంగా పాటిస్తూ వచ్చింది. అయితే, దీన్ని ఇకపై రద్దు చేస్తూ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణకు గడిని పెంచుతూ, ఖాళీల




సంఖ్య కంటే అభ్యర్థుల సంఖ్య 200 రెట్లు మించినపుడు మాత్రమే స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించాలి అనే నిబంధనను అమల్లోకి తీసుకొచ్చారు. దీంతో చాలా పోస్టుల నియామకాలకు ఇకపై ఒక్క మెయిన్స్ పరీక్షతోనే ఎంపిక ప్రక్రియ పూర్తవుతుంది.

**ఒకే పరీక్షతో నియామకాలు..** ఈ మార్పులు అమలులోకి వస్తే ప్రతి ఉద్యోగానికి ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు రాయాల్సిన అవసరం లేదు. ఒకే పరీక్ష ఆధారంగా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. దీనివల్ల పలు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ తక్కువ సమయంలో పూర్తి చేయగలిగే అవకాశం కలుగుతుంది. నిరుద్యోగులు మళ్లీ మళ్లీ పరీక్షలకూ, దరఖాస్తులకూ ఖర్చుపెట్టాల్సిన అవసరం లేకుండా ఊరట పొందుతారు. ప్రస్తుతం ఉన్న ఫ్రేమ్‌వర్క్ కంటే ఇది సులభమైన, వేగవంతమైన విధానంగా భావిస్తున్నారు.

**ప్రభుత్వ ఉత్తర్వులతో అమలులోకి..** ఏపీపీఎస్సీ చేసిన ప్రతిపాదనల్ని పరిశీలించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కొత్త విధానం ఎకడమిక్‌గా, అడ్మినిస్ట్రేటివ్‌గా కూడా సులువు కావడంతో భవిష్యత్‌లో మెజారిటీ ఉద్యోగ నియామకాలపై ఇది వర్తించే అవకాశముంది. నియామకాల్లో పారదర్శకత, వేగం, నాణ్యత పెరగనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సంస్కరణలతో రాష్ట్రంలో ఉన్న వేలాది మంది నిరుద్యోగుల ఆశలు మరింత బలపడే అవకాశం ఉంది. పరీక్షల ఒత్తిడిని తగ్గిస్తూ, అవకాశాలను విస్తృతంగా అందించే దిశగా ఇది ప్రభుత్వంచేసిన అడుగు.

## మరోసారి గిరిజనుల పట్ల ప్రేమ చాటుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్!

- పలు గిరిజన గ్రామాల్లో సందర్శించి వారితో మమేకమయ్యారు
- గిరిజనుల కష్టాలు తెలుసుకొని చలించిపోయారు
- పలు గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల నిర్మాణం పూర్తిచేశారు
- పవన్ తమ పట్ల చూపిన ప్రేమకు ఫిదా అయ్యారు
- పలువురు అధికారులు అకస్మాత్తుగా తమ గ్రామాలకు వచ్చారు
- గిరిజనులు ఆ అధికారులను అమాయకంగా చూస్తూ ఉండిపోయారు

**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజనుల పట్ల తన అభిమానాన్ని, అనురాగాన్ని మరోసారి చాటుకున్నారు. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలో పలు గిరిజన గ్రామాల్లో సందర్శించిన ఆయన వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో రానున్న చలికాలంలో వాళ్లు పడే ఇబ్బందులను గుర్తించి సుమారు ఆరు గ్రామాలకు తన సొంత డబ్బుతో దుప్పట్లు, రగ్గులను పంపిణీ చేశారు.**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజనుల పట్ల తన అభిమానాన్ని, అనురాగాన్ని మరోసారి చాటుకున్నారు. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలో పలు గిరిజన గ్రామాల్లో సందర్శించి వారితో మమేకమయ్యారు. వారి బాగోగులు అడిగి




తెలుసుకున్నారు. గిరిజనుల కష్టాలు తెలుసుకొని చలించిపోయారు. తమ గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదని తెలుసుకున్న పవన్ కళ్యాణ్ వెంటనే ఆయా గ్రామాలకు పంచాయితీరాజ్ మంత్రి హోదాలో రోడ్డు నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. పలు గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల నిర్మాణం పూర్తిచేశారు. పవన్ తమ పట్ల చూపిన ప్రేమకు ఫిదా అయ్యారు. ఈ క్రమంలోనే బుధవారం పంచాయతీ రాజ్ శాఖకు చెందిన పలువురు అధికారులు అకస్మాత్తుగా తమ గ్రామాలకు వచ్చారు. ఆ అధికారులు ఎందుకు వచ్చారో అక్కడ ఉన్న వారికి ఎవరికి అర్థం కాలేదు. గిరిజనులు ఆ అధికారులను అమాయకంగా చూస్తూ ఉండిపోయారు. ఇంతలో తమను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంపించారని, మీకు దుప్పట్లు, రగ్గులు ఇవ్వమని చెప్పారని ఆ అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే వాహనాల్లో నుండి పెద్ద పెద్ద బాక్సులు బయటకు తీసి వాటిలో ఉన్న దుప్పట్లు, రగ్గులను స్థానిక గిరిజన మహిళలకు పంచారు. ఇలా మక్కువ మండలంలో మొత్తం ఆరు గిరిజన గ్రామాల్లో దుప్పట్లను పంచారు. వర్షాకాలం సీజన్ జరుగుతుండగా, రాబోయే శీతాకాలం సమయంలో గిరిజన కుటుంబాలు చలి నుండి రక్షించుకోవాలని ఉద్దేశ్యంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఈ పంపిణీని బాగుజోల, చిలక మెండంగి, బెండమెడంగి, తాడిపుట్టి, దోయ్ వర, సిరివర గ్రామాల్లో మొత్తం 222 కుటుంబాలకు ఒక్కో ఇంటికి మూడు రగ్గులు చొప్పున పంపిణీ చేశారు. ఈ సహాయం అందుకున్న గిరిజనులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో తమను గుర్తుంచుకొని సహాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలం, చలికాలం సమయంలో రగ్గులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. గిరిజన గ్రామాల పట్ల పవన్ కళ్యాణ్ చూపుతున్న శ్రద్ధ, సానుభూతి ప్రజల్లో విశేష స్పందన తెచ్చింది. ఇటీవల సందర్శనలో గిరిజనుల కష్టాలు అర్థం చేసుకున్న ఆయన, అవసరమైన సహాయం అందించడంలో ముందంజ వేస్తున్నారు. ఈ చర్యలతో పవన్ కళ్యాణ్ గిరిజనుల హృదయాలను గెలుచుకుంటూ, మానవతా విలువలను పెంపొందిస్తున్నారు.

# ఆగష్టు 15 నుంచి మహిళలకు... ఉచిత బస్సు ప్రయాణం..!!

(మొదటిపేజి తరువాయి) పెట్టింది. ఇప్పటికే ఆ పేరుతో టికెట్ల రూపకల్పన, సాఫ్ట్‌వేర్ మార్పులు, సిబ్బందికి శిక్షణ వంటి ఏర్పాట్లన్నీ వేగంగా సాగుతున్నాయి.

**“స్త్రీ శక్తి” టికెట్లపై ప్రత్యేక ముద్రణ...** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జారీ చేసే నమూనా టికెట్లపై “స్త్రీ శక్తి” అని ముద్రించారు. ప్రయాణం ఉచితంగా లభిస్తుందని తెలియజేస్తూ “జీరో ఫేర్ టికెట్” అనే పేరుతో టికెట్లు జారీ చేస్తారు. వాటిపై చార్జీలు, ప్రభుత్వ రాయితీ వివరాలు కూడా స్పష్టంగా ముద్రించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రయాణ సమయంలో మహిళలకు ఏ మాత్రం అనుమానాలు లేకుండా స్పష్టత కలుగుతుంది.

**సిబ్బందికి శిక్షణ, సాఫ్ట్‌వేర్ లో మార్పులు...** ఈ పథకం అమలులోకి వచ్చే నేపథ్యంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, డిపో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఇవాళ్టి నుంచే జిల్లాలోని అన్ని డిపోలలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం







కానున్నాయి. ఈ టికెట్లు వేగంగా, సులభంగా జారీ అయ్యేలా టికెట్ మిషన్లు, యూటీఎస్ సాఫ్ట్‌వేర్‌లో అవసరమైన మార్పులు ఇప్పటికే పూర్తి చేశారు. మహిళలు బస్సుల్లో ఎక్కగానే తక్షణమే టికెట్ అందేలా వ్యవస్థను మేధాసారంగా రూపొందిస్తున్నారు.

**ఆర్థిక భారం తగ్గించే చొరవ...** “స్త్రీ శక్తి” పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు, రాబోయే రోజుల్లో ఉద్యోగాలకు, వైద్య సేవలకు వెళ్తున్న లక్షలాది మహిళలకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. ఈ పథకం మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వేచ్ఛాయుతంగా ప్రయాణించేందుకు దోహదం చేస్తుందనేది అధికార వర్గాల విశ్లేషణ.

## జగన్ నెల్లూరు పర్యటనలో తోపులాట..

### కానిస్టేబుల్‌కు గాయాలు

- నగరంలోకి ప్రవేశించినప్పటి నుంచే జగన్ రెచ్చగొడుతూ తన వెనుకే రావాలి
- కాన్వాయ్ నుంచి కార్యకర్తలకు పిలుపునివ్వడంతో వారు పరుగులు తీశారు
- పోలీసులు వారిస్తున్నా జగన్ మాత్రం రండి.. రండి.. అని పిలవడంతో తోపులాట
- పోలీసులు పెట్టిన బారికేడ్లను కార్యకర్తలు పక్కకు నెట్టి ఒక్కసారిగా ముందుకెళ్లారు
- తోపులాటలో కానిస్టేబుల్‌పై వైకాపా కార్యకర్తలు పడిపోవడంతో ఆయన చేయి విరిగింది
- మాలకొండయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

**నెల్లూరు:** వైకాపా అధ్యక్షుడు జగన్ నెల్లూరు పర్యటనలో తోపులాట జరిగింది. జైలులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి



ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వెళ్తున్న సమయంలో వైకాపా కార్యకర్తలు ఆంక్షలు ఉల్లంఘించి భారీగా ప్రధాన రహదారిపైకి చేరుకున్నారు. నగరంలోకి ప్రవేశించినప్పటి నుంచే జగన్ రెచ్చగొడుతూ తన వెనుకే రావాలని కాన్వాయ్ నుంచి కార్యకర్తలకు పిలుపునివ్వడంతో వారు పరుగులు తీశారు. పోలీసులు వారిస్తున్నా జగన్ మాత్రం రండి.. రండి.. అని పిలవడంతో తోపులాట చోటుచేసుకుంది. ప్రసన్న కుమార్‌రెడ్డి





ఇంటికి చేరే రోడ్డుపై పోలీసులు పెట్టిన బారికేడ్లను కార్యకర్తలు పక్కకు నెట్టి ఒక్కసారిగా ముందుకెళ్లారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. ఈ ఘటనలో కావలి స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలయ్యాయి. ఓ సీఐ కిందపడిపోయారు. తోపులాటలో కానిస్టేబుల్‌పై వైకాపా కార్యకర్తలు పడిపోవడంతో ఆయన చేయి విరిగింది. దీంతో మాలకొండయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## చిరంజీవి పాటలకు డ్యాన్స్ అదరగొట్టిన సుధీర్, నిహారిక..

**సుడిగాలి సుధీర్ హోస్ట్ గా ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోన్న సర్కార్ సీజన్ 5 సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది.ఇప్పటికే ఈ సీజన్ లో ఇప్పటికే ఎనిమిది ఎపిసోడ్లు పూర్తి కాగా, తొమ్మిదో ఎపిసోడ్ శుక్రవారం (ఆగస్టు01)న స్ట్రీమింగ్ కు రానుంది.**

సుడిగాలి సుధీర్ హోస్ట్ గా ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోన్న సర్కార్ సీజన్ 5 సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. సుధీర్ హోస్టింగ్ , సెలబ్రిటీల ఆటా పాటలతో ఈ గేమ్ షోకు ఓటీటీలో టాప్ రేటింగ్స్ వస్తున్నాయి. జూన్ 6 నుంచి సర్కార్ సీజన్ 5 ప్రారంభం కాగా ఇప్పటివరకు ఎనిమిది ఎపిసోడ్లు పూర్తయ్యాయి. ఈ శుక్రవారం (ఆగస్టు 01) తొమ్మిదో ఎపిసోడ్ స్ట్రీమింగ్ కు రానుంది. కామాక్షి భాస్కర్ల, దక్ష నగార్కర్, కోమలి ప్రసాద్, హర్ష్




రోహన్, శ్రీదేవి, వాసంతిక, యాదమ్మ రాజు, బమ్ చిక్ బబ్లూ, హీరో విజయ్ ఆంటోని, బ్రిగిడా, గెటప్ శీను, ఆటో రామ్ ప్రసాద్, ప్రియాంక జైన్, కావ్య శ్రీ, దీపికా రంగారావు సింగర్ సమీరా.. ఇలా ఎందరో సెలబ్రిటీలు సర్కార్ గేమ్ లో సందడి చేశారు. తమ ఆట పాటలతో ఆడియెన్స్ ను అలరించారు. ఇక సర్కార్ సీజన్ తొమ్మిదో ఎపిసోడ్ మరింత ప్రత్యేకం కానుంది. ఎందుకంటే ఈ ఎపిసోడ్ లో మెగా డాటర్ నిహారిక కనిపించనుంది. ఆమెతో పాటు హీరో నవదీప్, గతంలో ఇదే షోకు హోస్ట్ గా వ్యవహరించిన యాంకర్ ప్రదీప్, హీరోయిన్ చాందినీ చౌదరీలు రాబోయే ఎపిసోడ్ లో సందడి చేయనున్నారు. ఇప్పటికే ఈ ఎపిసోడ్ కు సంబంధించిన ప్రోమో రిలీజ్ కాగా అభిమానుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి పాటలకు సుధీర్, నిహారిక కలిసి వేసిన స్టెప్పులు మెగాభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇక ఎప్పటిలాగే నవదీప్ జోకులు, ప్రదీప్ పంచులు కూడా ఈ ఎపిసోడ్ లో హైలెట్ గా నిలవనున్నాయి. ముఖ్యంగా చాలా రోజుల తర్వాత ఒకే ఫ్రేమ్ లో కనిపించి ఆడియెన్స్ ను ఎంటర్ టైన్ చేశారు సుధీర్, ప్రదీప్. దీంతో ఈ ఎపిసోడ్ కోసం ఓటీటీ ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మెగా ఎపిసోడ్ శుక్రవారం సాయంత్రం 7 గంటలకు స్ట్రీమింగ్ కు రానుంది.

**సామాన్యులకు ఛాన్స్...** కాగా ఆహా సర్కార్ సీజన్ షోలో సాధారణ ప్రేక్షకులు కూడా పాల్గొనే సువర్ణావకాశాన్ని కల్పించారు. అది కూడా ఇంటి నుంచే. ఇందుకోసం ఆహాలో ఈ గేమ్ షో చూస్తూ డిస్ ప్లే అయ్యే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీకు పంపిన ప్రశ్నలకు సరైన సమాధానాలు వాట్సాప్ ద్వారా పంపితే చాలు.. స్పోర్ట్స్ బైక్ లాంటి సర్ ప్రైజ్ గిఫ్ట్ లు గెల్చుకోవచ్చు.

## ఏపీ రైతులకు బంగారం లాంటి వార్త చెప్పిన ప్రభుత్వం.. ఆ వడ్డీ మాఫీ

సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న నీటి పన్నుపై వడ్డీ బకాయిలు మొత్తం మాఫీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు పెద్ద ఊరటను ఇచ్చింది. రూ.85.81 కోట్ల వడ్డీని మాఫీ చేస్తూ జారీ చేసిన జీవోతో, లక్షలాది చిన్న, సన్నకారు రైతులు.. అసలు పన్ను మొత్తాన్ని చెల్లించే అవకాశం ఉంటుంది.



ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది మంది రైతులకు రిలీఫ్ కలిగించే నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న నీటి పన్నుపై వడ్డీ బకాయిలు మొత్తాన్ని పూర్తిగా మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2024%-%25 ఆర్థిక సంవత్సరం వరకు పెండింగ్‌లో ఉన్న వడ్డీ మొత్తంగా రూ.85.81 కోట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించగా.. రైతులపై అదనపు భారం పడకూడదని భావించిన ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఒక్కసారిగా రద్దు చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ జూలై 31న జీవో నెం. 262ను విడుదల చేసింది. ఏపీ నీటి పన్ను చట్టం - 1988 ప్రకారం ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. రైతుల వద్ద నుంచి మిగిలిన అసలు బకాయిలను వసూలు చేస్తూ, వాటికి వడ్డీ మొత్తాన్ని మాఫీ చేయాలని భూపరిపాలన కమిషనర్ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది.

**వడ్డీ మాఫీ-రైతులకు ఊరట, ప్రభుత్వానికి ఆదాయం...** వాటర్ టాక్స్ వసూలులో వడ్డీ రైతులకు పెద్ద భారంగా మారడంతో, వడ్ల సాగు చేసే చిన్న రైతులపై తీవ్ర ప్రభావం పడింది. తక్కువ సాగుపై పెద్ద మొత్తంలో వడ్డీ వేయడంతో అసలు బిల్లు చాలామంది చెల్లించలేదు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల.. రైతులు ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులు.. అసలు పన్నులో చెల్లించే అవకాశముంది. అటు ప్రభుత్వం కూడా వడ్డీని మాఫీ చేయడం ద్వారా.. అసలు పన్నును అయినా వసూలు చేసే వీలుంటుంది. ఇప్పటికే అంచనా ప్రకారం రూ.100 కోట్లకు పైగా అసలు బకాయిలు ఉన్నట్లు రెవెన్యూ శాఖ లెక్కలు చెబుతున్నాయి.

**నిధుల అంగీకారంతో జీవో విడుదల...** ఈ ఉత్తర్వు కోసం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అంగీకారం కూడా లభించింది. జూన్ 24న ఫైనాన్స్ విభాగం నుంచి స్పష్టమైన క్లియరెన్స్ వచ్చిందని, తదుపరి చర్యలకు సంబంధించి భూముల పరిపాలన కమిషనర్, ప్రత్యేక ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి ఆదేశాలిచ్చారని ప్రభుత్వం తెలిపింది.

# రైతులకు ద్రోహం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలి**

**తీవ్ర వర్షాభావంతో రాయలసీమ రైతుల విల విల**

**వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లాఅధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు జూలై 31 సూర్య న్యూస్ :** రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో తొండపాడులో నిర్వహించిన సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుల కోసం ఏటా ఇన్సూరెన్స్ ప్రభుత్వమే ప్రతి పంటకు ప్రతి ఎకరాకు ముందుగానే చెల్లించేది పంట నష్టపరిహారం కూడా వెంటనే వచ్చేది కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కనుక ఇప్పటికైనా ప్రభుత్వం కట్టాలి గత వారం రోజులుగా సర్వర్లు పనిచేయక రైతులు తీవ్ర అవస్థ పడుతున్నారు.కనుక ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇన్సూరెన్స్ కట్టే గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటివరకు రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అన్నదాత సుఖీభవ కూడా ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు.రాయలసీమ లో ఇప్పటికీ సరైన వర్షాలులేక పంటలే వెయ్యలేదు కనుక ప్రభుత్వం ఎకరాలు పెట్టుబడి కింద పదివేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి ,సుబ్బు ,ఆచారి, జ్ఞానేశ్వర్ రెడ్డి ,వెంకటేశ్వర్లు ,రాజ గోపాల్, వెంకటస్వామి, హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**యువ ప్రెస్ టీం వార్త స్పందన కు చట్టపరమైన...**

## చర్యలు తీసుకుంటాం : ఎంపీడీవో రెడ్డి

**తాళ్లపూడి జూలై 31 సూర్య న్యూస్ :** మండలం లో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు ఆందోళన చెందుతున్నారు అనే వార్త తాళ్లపూడి యువ ప్రెస్ టీం ప్రచురించిన విషయం పాఠకులందరికీ తెలిసిన విషయమే ఈ సందర్భంగా ఎండిఓ. వేణుగోపాల్ రెడ్డి యువ ప్రెస్ టీం తో బుధవారం మాట్లాడు తూ తాళ్లపూడి మార్కెట్ లో ఫాస్ట్ ఫుడ్, కర్రీ పాయింట్స్, పానీ పూరి, కిరాణా, మరియు టీ దుకాణాదారులు ప్లాస్టిక్ వాడుతున్నట్టు సమాచారం రావడంతో పలు వ్యాపార వేత్తలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. మొదటి విడతగా 5000 రూపాయలు రెండో విడతగా 10000 రూపాయలు జరినామా విధిస్తామని, దుకాణదారులలో అప్పటికి చైతన్యం రాకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వేడి వేడి టీ కవర్లో పార్సిల్ అలాగే వేడి వేడి కూరలు ప్రజలు తినవద్దని హితవు పలికారు. వేడి వేడి పదార్థాలు ప్లాస్టిక్ కవర్ల ద్వారా శరీరం లోపలికి వెళితే క్యాన్సర్ బారిన పడతారని ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు.



## భూముల వ్యత్యాసాలను గుర్తించి సరి చేస్తాం

**: ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య**

**తాళ్లపూడిజూలై 31 సూర్య న్యూస్ :** ఫేజ్ 3 రి సర్వే ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు డివిజన్ తాళ్లపూడి మండలం నందు రీ సర్వే ఫేజ్ 3 లో భాగంగా అన్నదేవరపేట, తాళ్లపూడి, కుకునూరు, వేగేశ్వరపురం, పెద్దేవం, మలకపల్లి, గ్రామాలలో మొదటగా రెవెన్యూ రికార్డులు మరియు భూమి పై గల వ్యత్యాసాలను గుర్తించి సరిచేయడం జరుగుతుందని తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. గ్రామ సరిహద్దులు నిర్ధారించడం, గ్రామంలో గల ప్రభుత్వ భూముల యొక్క సరిహద్దులను కొలత వేసి నిర్ధారించడం, రైతు వారీ భూములను సర్వే చేసి రీ సర్వే రికార్డులు తయారు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు మరియు రైతులు అందరూ గ్రామంలో గల గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్ సహకరించాలని కోరారు.



**డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న...**

## వైద్య సిబ్బంది

**ఉరవకొండ జూలై 31 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని బూదగవి గ్రామంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ




డెంగ్యూ జ్వరం దోమల ద్వారా సంక్రమించే ఒక వైరల్ వ్యాధి. ఇది తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు మరియు దద్దుర్లు వంటి లక్షణాలను కలిగిస్తుంది. కొన్నిసార్లు, ఇది తీవ్రమైన డెంగ్యూగా మారి ప్రాణాంతకం కూడా కావచ్చు.డెంగ్యూ నివారణకు అవగాహన చాలా ముఖ్యం.డెంగ్యూ జ్వరం అనేది డెంగ్యూ వైరస్ వల్ల కలిగే వ్యాధి, ఇది దోమల ద్వారా వ్యాపిస్తుంది.ప్రధానంగా ఈడిస్ ఈజిప్టి దోమలు డెంగ్యూ వ్యాప్తికి కారణమవుతాయి. డెంగ్యూ జ్వరం సాధారణంగా అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాలు మరియు కీళ్ల నొప్పులు, వికారం మరియు దద్దుర్లు వంటి లక్షణాలను కలిగి ఉంటుంది.కొందరిలో, డెంగ్యూ తీవ్రమైన డెంగ్యూగా మారవచ్చు. ఇది అంతర్గత రక్తస్రావం, షాక్ మరియు అవయవాలకు నష్టం కలిగించవచ్చు. ఇలాంటి సందర్భాల్లో వైద్య సహాయం చాలా ముఖ్యమైనదని కనుక సత్వర వైద్య సహాయం పొందాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంహెచ్ఎల్పి ప్రియాంక, ఏఎన్ఎం మంజుల, ఆశా వర్కర్లు లాలీబి, మాలమ్మ పాల్గొనడం జరిగింది.

# పుట్టిన ప్రతి శిశువుకు ఆధార్ నమోదు తప్పనిసరి

**5 సం. నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగా చేయించాలి**

**విదేశీయులు, NRI ల ఆధార్ నమోదు విషయంలో క్షేత్ర స్థాయిలో కచ్చితంగా తనిఖీలు జరపాలి..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు జూలై 31సూర్య న్యూస్:** పుట్టిన ప్రతి శిశువుకు ఆధార్ నమోదు తప్పనిసరిగా చేయించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన ప్రసూతి ఆసుపత్రులలో ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి, పుట్టిన శిశువుల ఆధార్ నమోదు తప్పనిసరిగా చేయాలని అధికారులను ఆదేశించారు...5 సం. నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగా చేయాలని తెలిపారు.పాఠశాలల్లో పిల్లలకు ఆధార్ %ఖజూ-ఫ్ఐశీఅ% పై అవగాహన కల్పించి, వారికి ప్రత్యేక క్యాంపులు నిర్వహించి బయో మెట్రిక్ చేయించాలని జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. విదేశీయులు, %చీ=×% ల ఆధార్ నమోదు విషయంలో క్షేత్ర స్థాయిలో కచ్చితంగా తనిఖీలు జరపాలని సూచించారు. ప్రతి మండలంలో కనీసం ఒక ఆధార్ కిట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. కోసిగి, కర్నూల్ అర్బన్ మండలాల్లో కొన్ని నకిలీ జనన సర్టిఫికెట్లు జారీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయని, విచారణ చేసి సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారికి ఆదేశించారు..నకిలీ సర్టిఫికెట్ లు జారీ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఆధార్ కేంద్రంలో సేవల కోసం వసూలు చేసే చార్జీల వివరాలు ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రతి పౌరుడు '%ఎ-ఖుఒస్త్రుతీ%' మొబైల్ యాప్ ఉపయోగించి తన ఆధార్ వివరాలను సురక్షితంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఆధార్ లాక్/అన్‌లాక్, డిజిటల్ ఆధార్ కాపీ పొందడం, అప్డేట్ స్టేటస్ చెక్ చేయడం వంటి సేవలు పొందవచ్చని తెలిపారు.. ఆధార్‌ను సైబర్ మోసాల నుండి రక్షించేందుకు లాక్ చేయడం పై ప్రజలు శ్రద్ధ వహించాలన్నారు.ఈ యాప్ పై ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఆధార్ టీమ్ మేనేజర్ యస్.యం. జావీద్ UIDAI వారి ఆధ్వర్యములో చేయబోయే అంశాలు, ఆధార్ %బజూ-ఫ్ఐశీఅ% గురించి వివరించారు. సమావేశంలో %+ూఔ% జిల్లా అధికారి మరియు %ఠ జజుూ% జి.నాసర రెడ్డి గారు, జిల్లా రెవెన్యూ అధికారి %జ%.వెంకట నారాయణమ్మ, జిఎస్ డబ్ల్యుఎస్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి, అడిషనల్ డిఎంహెచ్ఓ భాస్కర్, డీఈవో శామ్యూల్ పాల్, ఎల్ డి ఎం రామచంద్రరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, విక్రమ్ సింహ పోస్టల్ సూపరింటెండెంట్ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




**లోతట్టు ప్రాంతాలపై పూర్తి..**

## అప్రమత్తంగా ఉన్నాం

**క్షేత్రస్థాయిలో అందుబాటులో అధికారుల బృందాలు**

**వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం**

**ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదు...జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ బ్యూరో జూలై 31సూర్య న్యూస్ :** జిల్లా పరిధిలోని ఎగువన వర్షాలు కురిసిన నేపథ్యంలో పులిచింతల నుంచి క్రమంగా వరద నీరు పెరుగుతూ వస్తోందని.దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు.చిన లంక, పెద్ద లంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి. వరద ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ వెంట విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.






**పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన జనసేన నాయకులు**


## డాక్టర్ దాసరి రవిశంకర్

**వేంపల్లె జూలై 31సూర్య న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు పర్యాటక శాఖ మంత్రి తో కలిసి చర్చించినట్లు వేంపల్లె కు చెందిన పులివెందుల జనసేన నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం జమ్మలమడుగు పర్యటన సందర్భంగ, గురువారం కడప కు వచ్చిన పర్యటన శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను జనసేన నాయకులు దాసరి రవిశంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ కప్పి సన్మానించారు. అనంతరం దాసరి రవిశంకర్ పులివెందుల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కోసం ఆయనతో చర్చించినట్లు తెలిపారు. అనంతరం చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్ నేతృత్వంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఆగస్టు నెలలో నిర్వహించే పలు సేవా కార్యక్రమాల పోస్టర్ ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాటంశెట్టి నాగేంద్ర, అతికారి కృష్ణ, జీవి రమణ , మార్కెట్ యార్డు డైరెక్టర్ లక్ష్మీ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్తు సమస్య తీర్చిన తెదేపా మండల ఇన్చార్జి గుమ్మారు ఈశ్వర్

**పామిడి జూలై 31సూర్య న్యూస్ :** పట్టణంలో 11వ వార్డు కాలనీ నందు లో వోల్టేజ్ సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇన్చార్జ్ ఈశ్వర్ కు తెలియజేశారు.వెంటనే స్పందించిన ఇన్చార్జి ఈశ్వర్ ఏఈ మధుసూదన్ మాట్లాడి గురువారం కాలనీవాసులకు లో వోల్టేజ్ సమస్య రాకుండా ఇన్చార్జి ఈశ్వర్ చేతుల మీదుగా నూతన ట్రాన్స్ఫార్మర్ ని ప్రారంభించారు. ఈశ్వర్ మాట్లాడుతూ పామిడి పట్టణంలో గాని మండలంలో గాని ఎక్కడైనా విద్యుత్ సమస్య తో ప్రజలు బాధపడుతుంటే ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్లు ఇబ్బంది ఉంటే ఏఈ మధుసూదన్ అందరికీ అందుబాటులో ఉండే అందరికీ పని చేస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మోహన్ కృష్ణ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్, కరూరు శివశంకర్, బాబావాలి,రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నాయి... వైయస్ జగన్

**రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది ...నా పర్యటనకు ఆంక్షలు ఎందుకు పెడుతున్నారు..?**

**జనం రాకుండా ఏకంగా రోడ్లనే తవ్వేశారు... టిడిపి గూండాలు దాడి నుండి తృతిలో ప్రసన్న అన్న తప్పించుకున్నారు**

**నెల్లూరు జులై 31 సూర్య న్యూస్ :** నన్ను చూసి చంద్రబాబు ఎందుకు అంత భయపడుతున్నారో అని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ వెన్నుపోటు చేసి ప్రజలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు నాయుడు అన్నారు..రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతుందనిచంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని, ప్రశ్నించే వారి గొంతు నొక్కేస్తున్నారన్నారు. జనం రాకుండా రోడ్లను తవ్వేశారు అని మండిపడ్డారు.. నాడు నేడు ఆగిపోయిందని ఇంగ్లీష్ మీడియం చదువు ఆగిపోయిందని రైతులు పంటకు గిట్టుబాటు ధర లేదని, ఉచిత ఇసుక ఎక్కడ అని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని,ఇచ్చిన హామీని నెరవేర్చమని అడిగితే ప్రజలపై తప్పుడు వాంగ్మూలాలతో అక్రమ కేసులు పెడుతూ జైల్లో నిర్బంధిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.టిడిపి గుండాల దాడి నుండి తృప్తిలో కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తప్పించుకున్నారని లేకపోతే ఈరోజు ప్రసన్నకుమార్ రెడ్డి దక్కే వారు కాదని అన్నారు.. ఎవరూ లేని సమయంలో ఇంట్లో ప్రసన్న కుమార్ రెడ్డి తల్లి ఒంటరిగా ఉన్న సమయంలో మూకుమ్మడిగా కొంతమంది ప్రసన్న ఇంటిని, ఫర్నిచర్ల ను ధ్వంసం చేసి కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తిని నష్టం చేశారన్నారు.. తన ఇంటి పై దాడి జరిగిందని ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోకపోగా తిరిగి ప్రసన్న పై అక్రమ కేసులు బనాయించారని తెలిపారు... ఎల్లకాలం ఒకే ప్రభుత్వం ఉండదని రేపటి రోజు మా ప్రభుత్వం వస్తుందని అప్పుడు తప్పు చేసిన ప్రతి ఒక్కరిని సప్త సముద్రాలు దాటుకొని వెళ్లిన తీసుకువచ్చి వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు... సుమారు 60 రోజులపాటు కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టు చేసి జైల్లో పెట్టారని... తప్పుడు కేసులు పెట్టి ఆ కుటుంబాన్ని మనోవేదనకు గురి చేశారన్నారు. నెల్లూరులోని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కి మరియు ప్రసన్న కుమార్ రెడ్డికి ఎప్పుడు ఎల్లవేళలా తన అండగా ఉంటానని హామీ ఇచ్చారు.జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం కావడంతో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు అలాగే కావలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి వార్డు ఇన్చార్జిలు మండల కన్వీనర్లు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం 01 ఆగస్టు, 2025

### ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు అందడమే...

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

:ఎమ్మెల్యేబొగ్గుల దస్తగిరి

**కోడుమూరు జూలై 31 సూర్య న్యూస్:** గ్రామాలలో దశాబ్దాల పాటు పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం. కోడుమూరు మండలం ఎర్రదొడ్డి. చిల్ల బండ. గ్రామాలలోజరిగిన సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరయ్యారు. ఈ కార్యక్రమం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి యువ నాయకుడు ఎర్రదొడ్డి. అరుణ్ కుమార్ చిలబండ. మాబు. సుధాకర్. ఆధ్వర్యంలో గురువారం గ్రామాలలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిసూపరి పాలన తొలి అడుగు కార్యక్రమానికి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేబొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు పంటల బీమా ఉచిత ఇసుక పెంచిన పెన్షన్లు ఆరోగ్యశ్రీ పీహెచ్ సి మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం స్కూళ్ల ఆధునీకరణ మహిళలకు డ్వాక్రా బలోపేతం ఉచిత రేషన్ మహిళా భద్రత యువతకు స్కిల్ డెవలప్మెంట్ ఉద్యోగ అవకాశాలు తాగునీటి పథకాలు గ్రామీణ రహదారుల అభివృద్ధి స్మార్ట్ గ్రామల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ప్రతి ఇంటి గడప వద్దకు వెళ్లి వారి కుటుంబాల్లో పెద్దకొడుకుగా వారి యోగక్షేమాలు అడిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సుపరిపాలన గురించి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏవైనా అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే అందుబాటులో ఉంటానని సమస్య వస్తే మీ ఇంటి పెద్ద పెద్దకొడుకునై పరిష్కరిస్తానని హామీని ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని ఏ సమస్య అయినా అధికారులు దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించాలని హెచ్చరించారు. రానున్న మరో నాలుగు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో త్రాగినీటి సమస్య, రోడ్ల సమస్య ల ను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోరంట్ల సర్పంచు సద్దల బాలకృష్ణ, కొత్తపల్లి టిడిపి నాయకులు లక్ష్మన్న ఎర్రదొడ్డి టిడిపి నాయకులు రామ్ చరణ్ కుమార్, నాగరాజు, కీలు అయ్యన్న, బి. మధు, సిలబండ టిడిపి నాయకులు వలి. సుభాన్, ఉప్పరి లక్ష్మన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాగలక్ష్మి దేవస్థానం ముఖద్వార భూమి పూజ

**జగ్గయ్యపేట జూలై31 సూర్య న్యూస్:** పట్టణం లో 12వ వార్డు,ధనం బోర్డు కాలనీకి వెళ్లే రోడ్డులోఉన్న నాగలక్ష్మి అమ్మవారి దేవస్థానం రహదారి ముఖద్వారం ఏర్పాటుకు గురువారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవాల యానికి ఈ కొత్త రహదారి ముఖద్వారం ఏర్పాటుతో భక్తుల రాకపోకలు సులభతరం అవుతాయని,అలాగే దేవస్థానం ప్రతిష్ట మరింత ఇనుమడిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైదా, ఆలయ అర్చకులు సాంబయ్య,నాగలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పౌర హక్కుల దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు జూలై 31 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని నక్కన దొడ్డి గ్రామంలో అధికారులు పౌర హక్కుల దినోత్సవన్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమాదేవి పౌర హక్కుల పై అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



### ఏగిరెడ్డి నారాయణరావుకు ఘన నివాళులర్పించిన

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతీపురం జూలై 31 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎగిరెడ్డి నారాయణరావు గురువారం తెల్లవారుజామున మరణించగా,సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, పార్వతీపురం మండలం నర్సిపురం



గ్రామానికి వెళ్లి నారాయణరావు మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన భౌతిక దేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి నారాయణరావు పాడె మోసిన ఎమ్మెల్యే విజయచంద్ర ఆయన పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎగిరెడ్డి నారాయణరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఎన్నో ఒడిదుడుకులును ఎదుర్కొని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచారని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పాటుపడే నారాయణరావు మనమధ్య లేకపోవడం విచారకరమని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి నారాయణరావు లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. నారాయణరావు అడుగుజాడల్లో నడవడమే మనందరం ఆయనకిచ్చిన ఘన నివాళులని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అభిప్రాయపడ్డారు.

# మండలంలో వైన్ షాపులు 2.. బెల్ట్ షాపులు..200..!

### రెండు వైన్ షాపుల్లో భాగస్తులకు పర్సంటేజ్ లొల్లి...!...మద్యానికి బానిసై రోడ్డెక్కిన ఎన్నో కుటుంబాలు..!

**పెద్దకడబూరు జూలై 31 సూర్య న్యూస్ :**

మండలంలో తాగేందుకు బుక్కెడు త్రాగునీరు లేని పల్లెలు ఉన్నాయేమో,కానీ మద్యం దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేవు. ప్రస్తుతం పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతూ మారుమూల గ్రామాలు మద్యం మత్తులో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రతి గ్రామంలో కూడా పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు గెలుస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి అనేకమంది తమ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. గ్రామాల్లో అందుబాటులో మద్యం జరుగుతుండడంతో అప్పులు చేసి తాగి ఎన్నో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. మండలంలో గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుపు తినడం ఆశ్చర్యానికి మండలంలో అనుమతి పొందిన రెండు వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే,మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాప్ నిర్వాహకులపై కన్నెత్తి కూడా చూడటం లేదు. అదేవిధంగా వైన్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకే అధిక ప్రయారిటీ ఇస్తున్నారు. నేరుగా కస్టమర్ కి అమ్మితే ఎమ్మార్పీ దొర మాత్రమే వస్తుందని,అదే బెల్ట్ షాప్ కు అమ్మితే ఎంఆర్పీకీ మించి అమ్మొచ్చనే ఉద్దేశంతో వైన్ షాప్ నిర్వాహకులు ఈ దందా చేస్తున్నట్లు







సమాచారం.వైన్ షాపులలో మామూలు లిక్కర్ ఉంచి బెల్ట్ షాపులకు మంచి కంపెనీ మద్యం బాటిల్ లను, పేరున్న బ్రాండ్లను క్వార్టర్ బాటిల్ పై రూ.30 వరకు ఎక్కువ రేట్లకు బెల్ట్ షాపులకు పంపిస్తున్నారు. మొదట ఎమ్మార్పీ పై రూ.5 అదనంగా అమ్మిన వైన్ షాప్ ల నిర్వాహకులు, ఇప్పుడేమో ఏకంగా క్వార్టర్ బాటిల్ పై రూ.30 అదనంగా బెల్ట్ షాపు నిర్వాహకుల వద్ద తీసుకుంటున్నారు. వాళ్లు మరో రూ.30 చూసుకొని కస్టమర్లకు ఇస్తున్నారు. వైన్ షాపుకు వచ్చిన కస్టమర్లకు మాత్రం అడిగిన బ్రాండ్ లేదని, ఇతర బ్రాండ్లకు చెందిన సీసాలను అంటగడుతున్నారు.దీంతో కొన్నిసార్లు షాపులోని సిబ్బందితో కస్టమర్లు గొడవకు దిగుతున్నా పరిస్థితులు కూడా కనిపించాయి.వైన్ షాపుల యజమానుల నిర్వాహకంతో మండలంలో రోజుకో కొత్త బెల్ట్ షాపు పుట్టుకొస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

**పచ్చని సంసారాల్లో చిచ్చు:-** మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దీంతో పొద్దంతా రొమ్ములు విరిగేటట్టు పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి విచ్చేస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహిస్తుండడంతో యువత కూడా పెడదారి పడుతున్నారు.

**పల్లెల్లో పేరుకే కిరాణం.. కానీ అమ్మేది మద్యం:-** పల్లెల్లో అనేకమంది పేరుకే కిరణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు.సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ లో పెట్టుకొని మరి విక్రయిస్తున్నారు. వైన్ షాప్ ల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోలు అలాగే బైకుల ద్వారా పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారు. మద్యం మత్తులో పల్లెల్లో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గురువులు సమాజానికి దారి దీపాలు

: ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట జూలై31 సూర్య న్యూస్:** గురువులు సమాజానికి దారి దీపాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు.జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు జిల్లా



పరిషత్ పాఠశాలలో బయాలజీ అధ్యాపకులుగా పనిచేయుచున్న నందిగం నాగమల్లేశ్వర రావు గురువారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా చిల్లకల్లు హై స్కూల్లో ఏర్పాటుచేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. నాగమల్లేశ్వరరావు దంపతులను సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువులు సమాజానికి దారిదీపాలు.వారు తమ బోధన ద్వారా ఎన్నో తరాలకు వెలుగునిచ్చి, సమాజ అభివృద్ధికి పునాది వేస్తారని అన్నారు. నాగమల్లేశ్వరరావు తన దీర్ఘకాల ఉపాధ్యాయ వృత్తిలో అనేకమంది విద్యార్థులకు శాస్త్రజ్ఞానం అందించడమే కాకుండా, క్రమశిక్షణ, మానవీయ విలువలను కూడా అలవర్చారు.ఆయన వంటి నిబద్ధత కలిగిన గురువుల వలననే సమాజం ఎదుగుతుంది అని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన అనుభవం, జ్ఞానం సమాజానికి మరింత ఉపయోగపడాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. నాగమల్లేశ్వరరావు దంపతుల భవిష్యత్ జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూలు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అంగన్వాడి వర్కర్ల...

## పని భారం తగ్గించండి

అంగన్వాడి వర్కర్స్ & అండ్ హెల్పర్స్ యూనియన్

**సూళ్లూరుపేట జులై 31సూర్య న్యూస్:** సూళ్లూరుపేట తడ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల నందు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ కలసి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినత పత్రం ఇచ్చి,నిరసన తెలియజేశారు. అంగన్వాడి వర్కర్లకు ఇప్పటికే పని భారం ఎక్కువగా ఉందని, ఫోన్లలో రకరకాల సర్వేలతో, రకరకాల పనులతో పిల్లలకు చదువు చెప్పే సమయం లేకుండా పోతుందని, అదనంగా ప్రతినెల 1వ తేదీ ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కూడా మమ్మల్ని ఇవ్వమనడం దారుణంగా ఉందని తెలిపారు. మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతానికి ఆగస్టు నెల ఒకటో తేదీ మాత్రమే పెన్షన్ పంపిణీ చేస్తామని అటు తర్వాత నుంచి మేము పెన్షన్ ఇవ్వమని తెలిపారు. పై కార్యక్రమంలో సూళ్లూరుపేట ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఎం హైమావతి, సిఐటియు నాయకులు కే లక్ష్మయ్య, సిహెచ్ సుధాకర్,మరియు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.




# జగన్ పర్యటన విజయవంతం

### అష్టదిగ్బంధనను తొలగించుకొని జగన్ కు అడుగడుగునా నీరాజనం

### ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత.. పోలీసులు లాఠీ చార్జ్ ప్రసన్నకుమార్ చేతికి గాయం

### పోలీసులు ఆంక్షలు.. కట్టుదిట్ట నడుమ ముగిసిన జగన్ పర్యటన








**నెల్లూరు జులై 30 సూర్య న్యూస్ :** ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని అవాంత్రాలు ఎదురైనా ముళ్లకంచెలును చేదించుకుంటూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనను వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జిలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, అభిమానులు కార్యకర్తలు విజయవంతం చేశారు.. అడుగడుగునా జననీరాజనంతో నలు మూలల నుండి ఉవెత్తున ఎగిసిన జనం మధ్య కాన్వాయ్ పై కదులుతున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని చూసి అభిమానులు కేరింతలతో జై జగన్ అంటూ నినాదాలు చేసుకుంటూ కాన్వాయ్ కి ఇరువైపులా ప్లకార్డులతో జనం మధ్య జగన్ కదులుతుంటే చూడటానికి రెండు కళ్ళు సరిపో లేదంటూ అభిమానులు కేరింతలు.. పోలీసులు ఆంక్షలు అడుగడుగునా అష్టదిగ్భంధనలు ముళ్ళకంచలు లాఠీచార్జులు జగన్మోహన్ రెడ్డి పర్యటన ను అడ్డుకోలేక పోయాయి... హెలిపాడ్ వద్ద నుండి నెల్లూరు చెముడు గుంటలోని సెంట్రల్ జైలు వద్ద కాకాని గోవర్ధన్ రెడ్డి సుమారు 60 రోజులుగా జైల్లో ఉన్న నేపథ్యంలో ఆయన పరామర్శించేందుకు విచ్చేశారు. అనంతరం ఇటీవల కోవూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై టిడిపి నాయకులు చేసిన దౌర్జన్యకాండ పై ఆయన ను పరామర్శించేందుకు షెడ్యూల్లో ఉన్న నేపథ్యంలో ప్రసన్న కుమార్ ఇంటి వద్ద పోలీసులు కొంత అత్యుత్సాహం ప్రదర్శించారు.. ప్రసన్నకుమార్ రెడ్డిని చూసేందుకు పలువురు వైసీపీ నాయకులకు కార్యకర్తలు అభిమానులు రాగా పోలీసుల లాఠీచార్జి చేశారు.. ఇది గమనించిన మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అక్కడే ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ప్రసన్నకుమార్ రెడ్డి బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో కొంత ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ ఇంటి వద్దకు జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నీ మర్యాద పూర్వకంగా కలిసిన

# మన్యం జిల్లా అనుబంధ విభాగాల ఇన్చార్జ్ వీర రెడ్డి

**పార్వతీపురం జూలై 31 సూర్య న్యూస్ :** రాబోయే వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పార్టీ కార్యకర్తలకు పెద్దపీట వేయనున్నట్లు మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు జోగారావునీ పార్వతీపురంలో గల ఆయన స్వగృహం వద్ద గల క్యాంపు కార్యాలయంకి బుధవారం రాత్రి వైఎస్సార్సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల అనుబంధ విభాగాల ఇన్చార్జ్ వీర రెడ్డి వచ్చి మర్యాద పూర్వకంగా కలిసి వైఎస్సార్సీపీ అనుబంధ విభాగాల కమిటీల నియామకం పై చర్చించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జిల్లా, మండల స్థాయి అనుబంధ విభాగాల కమిటీల నియామకం ఇప్పటికే పూర్తయిందన్నారు. గ్రామ, వార్డు స్థాయి కమిటీల నియామకం త్వరలోనే పూర్తిచేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి అంశాలపై మాట్లాడారు.ముఖ్యంగా రానున్న జగన్మోహన్ రెడ్డి పాలనలో వైఎస్సార్సీపీ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి, వారే రాజు వారే మంత్రి అనే విధంగా కార్యకర్తలను చూసుకుంటామని జగన్మోహన్ రెడ్డి తెలిపిన విషయాలను వీర రెడ్డి ప్రస్తావించారు.



### టీడీపీ సుపారిపాలనలో ఇంటింటికి రెట్టింపు సంక్షేమ పథకాలు

# వై.నాగేశ్వరరావు యాదవ్

**కర్నూలు జులై 31సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం స్థానిక టిడిపి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు లోని 31 వార్డ్ టీడీపీ నాయకులతో కలిసి వై. నాగేశ్వరరావు యాదవ్ ఇం టింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేసి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అన్ని మీకు అందుతున్నాయా లేదా, ఏదైనా సమస్య ఉందా అని తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులతో చర్చించడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో ఏ ఏ పథకాలు ప్రవేశపెట్టింది, రాబోయే రోజులలోవెళ్లి వివరించడం జరిగింది.



### రిజర్వేషన్లు కోసం బిసిలు గర్జించే

# కొదమ సింహాలై రావాలి

**రాయలసీమ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేరంగుల ముత్యాలు**

**ఆగస్టు 3న అనంతపురంకు భారీగా తరలి రావాలంటూ బహుజనులుకు పిలుపు**

**చిన్నగొట్టిగల్లు జూలై 31 సూర్య న్యూస్:** తమ రిజర్వేషన్లను సాదించుకోవడం కోసం బహుజనులు గర్జించే కొదమ సింహాలుగా రావాలని రాయలసీమ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి కన్వీనర్ దేరంగుల ముత్యాలు పేర్కొన్నారు. గురు వారం భాకారపేట స్థానిక విలేకరుల సమావేశంలో కన్వీనర్ దేరంగుల ముత్యాలు మాట్లా డుతూ రాయలసీమ జిల్లా వాసులు, గ్రామ, మండల స్థాయిలలో నుంచి బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీలు భారీసంఖ్యలో అనంతపురానికి తరలి రావాలన్నారు.బహుజనుల ఆత్మీయ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున రాజకీయ నాయకులు ,లీడర్లు, ఉద్యోగస్తులు, విద్యావేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్పీఎస్ మరియు,ఆర్ ఇ ఎఫ్ నిర్మాత పోతుల నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ ప్రజలు తమ కులాల వారిగా కేటాయించిన రిజర్వేషన్ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు ,తెలుగు రాష్ట్రాలలో 56% బీసీలు ఉన్నా, బీసీలకు రాజకీయంగా విద్య,ఉద్యోగాలలో 44% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు , అలాగే ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అన్ని రంగాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమం అనంతపురం జిల్లాలో ఆగస్టు 3వ తారీఖున, లలిత కళా పరిషత్ లో ఉదయం 10 గంటలకు భారీ సంఖ్యలో తరలి రావాలని బిసి లకు పిలుపునిచ్చారు.



# గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

### ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ జులై 31 సూర్య న్యూస్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.గురువారం బయ్యారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్లో మండల తాహశీల్దార్ నాగరాజు అధ్యక్షతన జరిగిన రేషన్ కార్డుల పంపిన కార్యక్రమంలో 29 పంచాయతీలలో గల 26 రేషన్ షాపుల పరిధిలో అర్హులైన 647 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల అవసరాలను విస్మరించిందని రేషన్ కార్డు లేక అనేకమంది పేద ప్రజలు రేషన్ పొందలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలోని అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరి తెచ్చుకున్నారని,ప్రభుత్వానికి అండగా మహిళలు నిలవాలన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఇండ్లు వస్తాయని, ఇండ్లు రాలేదని ఎవరు అధైర్య పడవద్దని, ప్రభుత్వం మరో మూడు సంవత్సరాల కాలంలో అందరికీ ఇండ్లు ఇచ్చి తీరుతామని తెలిపారు.అనంతరం మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద అర్హులైన వారికి చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మూల మధూకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి,సూరం సుధాకర్ రెడ్డి,జులకంటి సీతారాం రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,రాసమళ్ళ నాగేశ్వరరావు,బీజ్జా వెంకటేశ్వర్లు,సనప సోమేష్,ఆర్ఐలు ఉపేందర్,సందీప్,జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,లక్ష్మి నారాయణ,రికార్డ్ అసిస్టెంట్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# పువ్వులా రాలిపోతున్న పసి మొగ్గలు..!

**చిన్నారుల మరణాలకు కారకులెవ్వరు...?**

**వెలుగులోకి వచ్చినవి కొన్నైతే.. రానివి ఎన్ని..?...తల్లిదండ్రుల శోకం...ఎవరికి శాపం...?**

**పాడేరు జూలై 31సూర్య న్యూస్:** జిల్లా లోని పాడేరు, అరకు రెండు నియోజక వర్గాలలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు,వృద్ధులకు,గిరిజనులకు అందాల్సిన వైద్య సేవలు అట్టుకెక్కింది.అనడంలో సందేహమేలేదు. అరకొర మందుల నిల్వలతో అరకొర వైద్య సేవలు అందించి వైద్యులు చేతులు దులుపు కొనే పరిస్థితి నెలకొంది అట్టెక్కిన వైద్య సేవలు వల్లే సరైన వైద్య సేవలు పొందక చిన్నారులు మృత్యువాత పడ్డారా...? అనే దానిపై (పువ్వులా రాలిపోతున్న పసి మొగ్గలు...) ప్రత్యేక కథనం..జిల్లా వ్యాప్తంగా 22 మండలాలు ఉన్నపటికీ ప్రతి ఏటా పాడేరు, అరకు రెండు నియోజక వర్గాల్లో గర్భిణీ స్త్రీలు కావచ్చు, బాలింతలు కావచ్చు, చిన్నారులు కావచ్చు, గిరిజనులు కావచ్చు, మృత్యువాత పడుతూనే వస్తున్నారు. ఇంత జరుగుతున్న వైద్య ఆరోగ్య శాఖ మాత్రం మిలిమేశాలు లెక్కిస్తూ వస్తుందె తప్ప...మూలాలు కనుగొనే పరిస్థితి లేకే ఈ పరిస్తితి తల క్రిందులై వాడి పోయిన పువ్వుల మాదిరిగా అభం శుభం తెలియని పసి మొగ్గలు ప్రాణాలు కోల్పోతున్నారు.చిన్నారుల మరణాలకు కారకులెవ్వరు...?వెలుగులోకి వచ్చినవి కొన్నైతే.. రానివి ఎన్నెన్నో...? తల్లిదండ్రుల శోకం...ఎవరికి శాపం....? గత కొన్ని రోజుల పాటు చూస్తే పాడేరు మండలం (లగిసిపల్లి పంచాయతీ మాటుగరువు), గుత్తులపుట్ పంచాయతీ (వంతలగుమ్మి), జి.మాడుగుల మండలం (పెద్దలోచలి, జోలంపుట్), హుకుం పేట మండలం (కొంతెలికోలని, ములియపుట్) , పెదబయలు మండలం (పోయిపల్లి పంచాయతీ గల్లెలపుట్టు) పరిదిలో చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఇలా చెప్పుకొంటూ పోతే అనేకం ఉన్నమాట నిజమే అని చెప్పక తప్పదు..జిల్లా కలెక్టర్ వారు రివ్యూ చేస్తున్నారనే భయంలో చిన్నారుల మరణాలకు సంబంధించి ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్త లు, ఎం ఎల్ హెచ్ పి లు, అంగన్వాడీ లు, డాక్టర్లు అందరు కలిసి మాఫీ చేస్తున్న రికార్డులు తారుమారు చేస్తున్న మరణాలు ఎన్నెన్నో...? జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటి కప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యవేక్షణ లేకపోవడం, మందుల కొరత ఉండడం, సీజన్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించకపోవడం, ముఖ్యంగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు,చిన్నారులు సరైనా సమయానికి వైద్య సేవలు అందించక పోవడం వల్లేఎక్కువ మందిబాలింతలు కావచ్చు చిన్నారులు కావచ్చు మృత్యువాత పడుతూనే ఉన్నారు. జిల్లా కలెక్టర్ మాత్రం మరణాలు సంభవిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని ఆర్భాట ప్రకటనలు చేస్తున్నారు. కాని ఎక్కడ చర్యలు తీసుకొన్న దాఖలాలు ఎక్కడ కనిపించిన పరిస్థితి లేనే లేదు. అందుకే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రానడంలో సందేహమేలేదు. వీళ్ళ మూలంగా అమాయకుల ప్రాణాలు గాలికి వదిలేస్తున్నారు. ఇప్పటికైనా చిన్నారుల మరణాలకు సమగ్రమైన విచారణ చేపట్టి సంబంధిత వైద్యాది కారులు, సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలు గిరిజన సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ కు డిమాండ్ చేస్తున్నారు. కాగా చర్యలు తీసుకుంటారో ఉపక్రమిస్తారో వేచి చూడాల్సి%శీ%దే మరి..



### శ్రీ రాఘవేంద్రుడి సన్నిధిలో...

# బంగారు పల్లకి సేవ


**మంత్రాలయం జూలై 31 సూర్య న్యూస్:** పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో గురవారం ఉదయం శ్రీ రాఘవేంద్ర స్వామి వారికి ఎంతో విశిష్టమైన వారం పురస్కరించుకొని బృందావనం అర్చకులు జయతీర్థ స్వామి, శ్రీ మఠం దివాన్ జీ.కె ఆచార్, సహాయ పీఆర్వో హెూన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి విశేష పూజలు చేపట్టి,అశేష జనవాహిని నడుమ, భాజాభజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, భక్తుల నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి,నరసింహ స్వామి, సెక్యూరిటీ సూపర్వైజర్ మూర్తి , సురేష్,సెక్యూరిటీ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## మాజి ముఖ్యమంత్రి ని కలిసిన వేంపల్లి జడ్పీటీసీ


**వేంపల్లె జూలై 31సూర్య న్యూస్ :** తాడేపల్లి లోని వైసీపీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసినట్లు వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి , గిడ్డంగివారిపల్లె వైసీపీ నాయకులు మాచిరెడ్డి దయానందరెడ్డి , తాటిమాకుల పల్లె వైసీపీ నాయకులు ఆర్ ఎల్ వి ప్రసాద్ రెడ్డి లు తెలిపారు.అనంతరం శాలువ కప్పి సత్కరించినట్లు తెలిపారు.అనంతరం వేంపల్లి పట్టణంలోని అభివృద్ధి పైన ,సమస్యల పైన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి వివరించినట్లు జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు.



### పారామౌంట్ కంపెనీకు అదనపు అనుమతులను


# నిలిపివేయండి

**ఎన్టీఆర్ బ్యూరో జులై 31 సూర్య న్యూస్ :** జిల్లా లోని పరిధిలోని జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు మండల పరిధిలో కొనకంచి గ్రామ రెవెన్యూ పరిధిలో పారామౌంట్ కంపెనీ 2022-2024లో నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుడు జావిద్ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేయటంలో అక్రమాలకు పాల్పడ్డారని కంపెనీపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పలువురు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనికి అత్యంత సమీపంలో పెట్రోల్ బంక్ కలిగి ఉన్నందున కంపెనీ ఉత్పత్తి వలన జరిగే ఒత్తిడితో ప్రమాదం జరిగే అవకాశం కూడా ఉన్నది. దాదాపు 50 లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వానికి సంబంధించిన రెవెన్యూ పోరంబోకులోని గ్రావెల్ను అక్రమంగా కంపెనీలోకి తరలించడం జరిగింది అదేవిధంగా మరో 20 లక్షల రూపాయలు విలువ చేసి ఇసుకను కూడా అక్రమంగా మునేరు కృష్ణా నదుల నుండి పొందడం జరిగింది. ఈ కంపెనీ వలన ప్రభుత్వానికి కోటి రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది.ఫిర్యాదుల పెండింగులో ఉన్నప్పటికీ పారా మౌంట్ కంపెనీ విస్తరణ పేరుతో పెనుగంచిప్రోలు మండల రెవెన్యూ కార్యాలయానికి అదనపు భూముల సబ్ డివిజన్ మరియు భూమి వర్గీకరణ కొరకు దరఖాస్తు చేసి ఉన్నారు. పారా మౌంట్ కంపెనీ వలన ఇప్పటికే ప్రమాదాలకు నిలయంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించి ఉన్నందున అదనంగా మరోసారి వారు చేసిన దరఖాస్తు పై ముందస్తుగా మైనింగ్, పరిశ్రమల శాఖ, పెట్రోలియం శాఖ, రెవిన్యూ, జాతీయ రహదారుల సర్కిల్ అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని అప్పటివరకు పై కంపెనీ వారికి ఎలాంటి అనుమతులను మంజూరు చేయకుండా నిలిపివేయాలని కోరుతున్నాను.




## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి

**పామిడి జులై 31 సూర్య న్యూస్ :** మండల ప్రధాన కార్యదర్శి ఖాసింకుమారుడి పెళ్లికి రావాలని ఆహ్వానించారు అందులో భాగంగానే గురువారం పట్టణంలో తిరుమల ఫంక్షన్ హాల్ నందు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వ దించారు కాసిం కుటుంబ సభ్యులు మాజి ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ మనకెం దుకు ధన్యవాదాలు ఇక్కడికి రావడం నా బాధ్యత ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ మన కుటుంబ సభ్యులనే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి, పట్టణ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సుధాకర్ ,బాలకృష్ణ, సర్పంచులు నరసింహ,చంద్రశేఖర్ రెడ్డి, బి రామచంద్ర,పురంధర్ రెడ్డి, సాకే ఓబులేష్ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .




# గండి క్షేత్రంలో 2 వ శ్రావణ మాస ఉత్సవం

**భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాం - గండి పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య**

**వేంపల్లె జూలై 31 సూర్య న్యూస్: :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గండిక్షేత్రంలో నిర్వహించే ఉత్సవాలకు భక్తుల రద్దీ పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.కోరుకున్న కోరికలు నెరవేర్చే కొంగు బంగారం లా ఆంజనేయ స్వామిని భక్తులు ఆరాధిస్తున్నారు.ఇక్కడ ప్రవహిస్తున్న పాపాగ్ని నదిలో స్నానాలు చేసి ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటే సకల పాపాలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ఈ శ్రావణమాస ఉత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి దాదాపు 10 లక్షల మంది భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటారు.

**గండి ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ ..** రేపు గండి క్షేత్రంలో రెండవ శ్రావణమాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీరాంజనేయ స్వామి ని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు . భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. గండిక్షేత్రం లో స్వయానా శ్రీ రామ చంద్రుడే ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తన బాణం తో మొలిచారని , ఇక్కడ ఆంజనేయ స్వామి సజీవంగా ఉన్నారని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి ని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు. దేవ స్థానం తరపున శాస్వత నిత్యాన్నదాన పథకం ద్వారా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





**గండి శ్రావణ మాస ఉత్సవాల కమిటీ సభ్యులు కొట్టే నారాయణ రెడ్డి...** గండిక్షేత్రం లో నిర్వహించే శ్రావణ మాస ఉత్సవాలకు వచ్చే భక్తులకు సకల సేవలు అందించడానికి ఉత్సవ కమిటీ అందుబాటులో ఉంటుందన్నారు. భక్తుల కోసం తాగునీరు, పార్కింగ్, టాయిలెట్లు, విశ్రాంతి ప్రదేశాలు, ఆరోగ్య శిబిరాలు , అన్నదాన కార్యక్రమాలు వంటి సౌకర్యాలు గండి దేవస్థానం కల్పించిందని తెలిపారు. అలాగే భద్రతా దృష్ట్యా పోలీసు సిబ్బంది నియామకం, సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పర్యవేక్షణ, వలంటీర్ల సాయంతో భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. అన్నదాన వేదికలు, దర్శన సమయాల వ్యవస్థీకరణ, భక్తులకు సరైన సమాచారం అందించే హెల్ప్ డెస్కలను కూడా ఏర్పాటు చేసినట్లు కొట్టే నారాయణ రెడ్డి తెలిపారు. భక్తుల సహకారంతో ఈ శ్రావణ మాసం ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు ఉత్సవ కమిటీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

సూర్య
శుక్రవారం 01 ఆగస్టు, 2025

### మెప్మా జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆర్పీలు కీలక పాత్ర పోషించాలి**

**పార్వతీపురం జూలై 31 సూర్య న్యూస్ :** పట్టణంలో నూతన హంగులతో సుందరీకరించిన మెప్మా జిల్లా కార్యాలయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం






ప్రారంభించారు.సుందరంగా తీర్చి దిద్దిన మెప్మా కార్యాలయంలో రిబ్బను కత్తిరించి ప్రారంభించిన ఎమ్మెల్యే అధికారుల సిబ్బందితో మాట్లాడి సంస్థ కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టణ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో మెప్మా ఆర్పీలు కీలకపాత్ర పోషించాలని సూచించారు.అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఏ సమయంలోనైనా తనను కలవవచ్చునని ఆర్పిలకు సూచించారు. ఇటీవల ప్రభుత్వం ఆర్పీల పదవీకాలం పై మంచి నిర్ణయం తీసుకుందని, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ సానుకూల దృక్పథానికి ఇది నిదర్శమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆర్పీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆర్పిలు కూడా ప్రభుత్వంలో భాగస్వాములేనని, బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆర్పీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సాగునీరు లేక ఎండిపోతున్న పంటలు : ఉపసర్పంచ్

**కొవ్వూరు/తాళ్ళపూడి జూలై 31 సూర్య న్యూస్ :** కొవ్వూరు రెవెన్యూ పరిధిలో ఉన్న దేవరపల్లి మండలంలో ఉన్న త్యాజంపూడి గ్రామ పరిధిలో ఉన్న 400 ఎకరాలలో



విస్తరించి ఉన్న ఆవచెరువులో సరైన వర్షాలు లేక ఎండిపోయే స్థితికి చేరుకుందని సుమారుగా 800 ఎకరాల వరకు ఉన్న వ్యవసాయానికి ఈ అవచెరువే రైతులకు దిక్కని ఈ సందర్భంగా వర్షాలు లేక వ్యవసాయం ఎండిపోతుందని ఈ ఆవచెరువుకు తాళ్లపూడి మండలంలోని ఉన్న తాడిపూడి ఎత్తిపోతల పథకం నుండి నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను త్యాజంపూడి గ్రామ ఉప సర్పంచ్ అయిన కుసులూరు వెంకట సతీష్ మరియు గ్రామ వార్డు మెంబర్ పల్లి వెంకట రత్నా రెడ్డి కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు తూరలను ఏర్పాటు చేసుకోవాలని అంటున్నారని రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు కనుక పాలకులు వెంటనే చొరవ తీసుకుని గ్రామ రైతుల సమస్యలను తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఉపసర్పంచ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగుభాష ఔన్నత్యాన్ని చాటడమే మా లక్ష్యం

**వడ్డి సుధాకర్**

**హిందూపురం జూలై 31సూర్య న్యూస్ :** తెలుగు భాషా ఔనత్వంచాటడమే లేపాక్షి ఫౌండేషన్ లక్ష్యం అని లేపాక్షి పాండేషన్ అదక్షులు పేర్కొన్నారు. తెలుగు భాషా



దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో తెలుగు భాషపై ఆసక్తిని, అభిరుచిని కలిగించుటకు విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు తెలుగు భాష ఔన్నత్యం అనే అంశంపై ఆగష్టు 7వ తేదీన బాలయేసు డిగ్రీ కళాశాలలో వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామని లేపాక్షి ఫౌండేషన్ అధ్యక్షులు సుధాకర్ తెలియజేశారు. ఆసక్తి కల్గిన పాఠశాల కళాశాల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలియజేస్తూ,ప్రతి మండలానికి ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు ఉంటాయని,గెలుపొందిన విజేతలకు 28వ తేదీ నిర్వహించబోయే కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలియజేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను 9908287127 నెంబర్ కు పంపాలని తెలియజేశారు.

### శాసనసభ్యులు వనమాడి కొండబాబును మర్యాదపూర్వకంగా కలిసిన

## సీరత్ కమిటీ నూతన కార్యవర్గం

**కాకినాడ బ్యూరో జూలై 31సూర్య న్యూస్:** నూతనంగా ఎన్నుకోబడిన శ్రీరత్ కమిటీ కార్యవర్గం గురువారం కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబును ఆయన






స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు నుండి కాకినాడ సిటీ నియోజకవర్గ సీరత్ కమిటీ అధ్యక్షులుగా ఎస్.కె రహీమ్, ఉపాధ్యక్షులుగా షేక్ ముర్తజ, మహమ్మద్ గౌస్ మొహిద్దిన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ అష్రఫ్ అలీ, జాయింట్ సెక్రెటరీగా మై బక్ త్తర్, ఎంఏ గాలిబ్, డైరెక్టర్లుగా షేక్ ఖాసిం సాహెబ్, మహమ్మద్ అబ్దుల్ రహీం, షేక్ అన్వర్, షేక్ అహ్మద్ బాషా లను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి ఖాన్, ఎండి ఆన్సర్, సయ్యద్ అలీ, ఖాదర్ ఖాన్, అర్బన్ భాష, జారుఖాన్, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## లింగాల ఐటీఐ కళాశాలలో మెగా జాబ్ మేళా

**లింగాల జూలై 31సూర్య న్యూస్ :** లింగాల ప్రభుత్వ ఐటీఐ, కళాశాలలో ఆగస్టు 3వ తేదీ ఆదివారం నాడు మెగా జాబ్ మేళా, నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న




రాణి తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో పలు కార్పొరేట్,సంస్థలు పాల్గొనను న్నాయని, ఇప్పటికే ఐటీఐ, కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు తమ ట్రేడుల ప్రకారం ఇందులో పాల్గొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు.

# కనీస వసతులు లేని దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దుర్గంధ భరితంగా, అపరిశుభ్రంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలు పరిశీలన**

**దేవనకొండ జూలై 31 సూర్య న్యూస్:** పేరుకే మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు. అక్కడ కనీస వసతుల్లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కనీస వసతులు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి సరికాదని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి. రవికుమార్, ఎం. రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్ లు ఆరోపించారు. గురువారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) బృందం ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికుల సౌకర్యార్థం కనీసం త్రాగడానికి మంచి నీళ్ల ఏర్పాటు చేయడం లేదన్నారు. అత్యవసర పరిస్థితులలో మలమూత్ర విసర్జనాల కోసం వెళ్తే తాళం వేసి ఉండడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 44 గ్రామాలకు కేంద్రమైన దేవనకొండ ఆర్టిసి బస్టాండ్ నందు కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన చెందారు. గతంలో అనేకమార్లు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు నెలకొన్న సమస్యలపై యువజన సంఘం ఆధ్వర్యంలో అధికారులకు




విన్నపించినప్పటికీ చర్యలు చేపట్టలేదన్నారు. బస్టాండ్ పరిసరాల్లో ఉన్న షాపులు, బంకులు నుండి అనేక మార్గాల్లో ఆదాయ వనరులు ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్టాండు అభివృద్ధికి ఏమాత్రం నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ బస్టాండ్ నందు మహిళలు గర్భిణీ స్త్రీలు వయా వృద్ధులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, లెట్రిన్, బాత్రూం సౌకర్యాలు కల్పించాలని, బస్టాండు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా



ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మహబూబ్ బాషా, మారుతి, రఘు, రాజీవ్, మురళి, చంద్రశేఖర్, బాలాజీ, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎంతో పుట్టా సోమన్న తనయుడు

**కాకినాడ బ్యూరో జూలై 31సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సింగపూర్ పర్యటన సందర్భంగా అక్కడ బ్యాంక్ ఆఫ్ అమెరికా



శాఖలో పనిచేస్తున్న తెలుగుదేశం అభిమాని కాకినాడ సీనియర్ జర్నలిస్ట్ విశ్రాంతి ఉపాధ్యాయులు పుట్టా సోమన్న చౌదరి తనయుడు పుట్టా వెంకట సత్య కృష్ణ (శ్రీనివాసు) కోడలు ఉమా ఆయనను కలిసిన శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము కాకినాడకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నామని గుర్తు చేస్తూ మీ రాకతో సింగపూర్ లో ఉన్న తెలుగు వారందరికీ పండుగ వాతావరణ వచ్చిందని అభినందనలు తెలిపారు.మీ కూటమి విజయం సాధించిన తర్వాత స్వయంగా వచ్చి అభినందిద్దామనుకున్నాం కానీ రాష్ట్ర పునః నిర్మాణ పనుల్లో మీరు పని ఒత్తిడిలో ఉన్నారన్న భావనతో మిమ్మల్ని కలవలేకపోయామని అయితే భగవంతుడు ఇచ్చిన వరం లా తమరు సింగపూర్ పర్యటనకు రావడం అందరి అదృష్టంగా భావిస్తున్నామని పుట్ట తనయుడు అన్నారు. వారితో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఫోటో దిగి వారిని ఆశీర్వదించారు.రాష్ట్ర అభివృద్ధిలో మీరంతా సహాయ సహకారాలు అందించాల్సిందిగా సీఎం కోరారు. తమ పర్యటన చారిత్రక ప్రాధాన్యత కలిగే విధంగా మీరంతా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కృషిచేయాలని పిలుపు ఇచ్చారు.

### జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం

**జగ్గయ్యపేట జూలై31 సూర్య న్యూస్ :** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ



జనార్ధన్ రూపొందించిన హాస్పిటల్ అన్ వీల్స్ సంచార వైద్య శిబిరం గురువారం వత్సవాయి మండలంలోని మక్కపేట గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ వైద్య విభాగాల నిపుణులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.మొత్తం 500 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో వైద్య సేవలను పొందారు.ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో గ్రామ సర్పంచ్ మల్లెల శివప్రసాద్, డాక్టర్ కామినేని భూపాల్ రావు, కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు,కట్టా కోటయ్య మరియు ఫౌండేషన్ వాలంటీర్ల పాత్ర ప్రముఖంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## 18 డిమాండ్ల సాధనకై పోరాటంలో పాల్గొనండి


**ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు**

**తాళ్లపూడి జూలై 31 సూర్య న్యూస్ :** ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల 18 రకాల డిమాండ్ల సాధనకై ఆగస్టు 2వ తేదీన తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తెలిపారు.ఈ ధర్నాలో ఏపీటీఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ధర్నా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తామని అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తామని ఆయన అన్నారు. దున్నా దుర్గారావు తెలిపారు.ఈ ధర్నాలో ఏపీటీఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ధర్నా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తామని అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తామని ఆయన అన్నారు.

### వధూవరులను ఆశీర్వదించిన ఆలూరు

## తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్

**ఆలూరు జులై 31 సూర్య న్యూస్ :** గుంతకల్ పట్టణం లోని పిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు పత్తికొండ డివిజన్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ అధికారి వెంకట రామయ్య కూతురి పెళ్లి



అంగరంగ వైభవంగా జరిగింది పెళ్లి కి ముఖ్య అతిదిగా ఆలూరు తెలుగు దేశం పార్టీ ఇంచార్జి వీర భద్ర గౌడ్ ను ఆహ్వానించారు అందులో భాగంగానే గురువారం గుంతకల్ పట్టణం లో పిఎంఅర్ ఫంక్షన్ హాల్ నందు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు డీస్పీ వెంకటరమయ్య కుటుంబ సభ్యులు ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.డీస్పీ కూతురు పెళ్లి కి ఆలూరు నియోజకవర్గం లోని తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు.

## మాంస విక్రేతలకు మున్సిపల్ కమిషనర్ సూచనలు

**జగ్గయ్యపేట జూలై31 సూర్య న్యూస్ :** పట్టణంలో మాంస విక్రయదారులతో స్థానిక మున్సిపల్ కమీషనర్ డిటివి కృష్ణారావు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ



సమావేశంలో కమిషనర్ మాంస విక్రయాలపై పలు సూచనలు చేసి, సలహాలు ఇచ్చారు.పట్టణంలో కబేలను వాడుకలోకి తీసుకురావడం జరుగుతున్నదని, ప్రతి వ్యాపారి కబేలలో మాత్రమే జంతువధ చేయాలని, ఇతరత్ర ప్రాంతములలో జంతువధ చేయరాదనీ తెలిపారు,వెటర్నరీ వైద్యులచే ధ్రువీకరణ పొంది ముద్ర ఉన్న వాటి మాంసం మాత్రమే విక్రయించాలని తెలిపారు.కొనుగోలుదారులకు ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలుదారులు క్లాత్ సంచి లేదా స్టీల్ బాక్స్ వంటి వాటికి అలవాటు పడేలా చూడాలని తెలిపారు.మాంసం చుట్టూ ఈగలు వాళ్లకుండా మెష్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# సిహెచ్‌సిలో గైనికాలజిస్ట్ ను నియమించాలి

**జిల్లా కలెక్టర్ ను కోరిన టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్,పాంగి పాండురంగస్వామి**

**పాడేరు జూలై 31సూర్య న్యూస్::** జిల్లాలో ముంచంగిపుట్టు పెదబయలు మండలలాకు చెందిన గర్భిణీ స్త్రీలకు సంబందించి పరీక్షించేందుకు గాను గైనికాలజిస్ట్ డాక్టరును ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఉన్న కామ్యూనిటీ హెల్త్ సెంటర్లో నియమించాలని టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు కోరారు .ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి మీడియాతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండల సి హెచ్ సి పరిధిలో 18 సబ్ సెంటర్లు, పెదబయలు మండలంలో 19 సబ్ సెంటర్లు ఉన్నాయ్ అని ముంచగిపుట్టు మండలంలో ఒక సి హెచ్ సి తో పాటు రెండు పీహెచ్ సి లు కిలగడ లబ్బుర్రు,పెదబయలు లో 3 పి హెచ్ సి లు గోమాంగి రూడకోట పెదబయలు ఉన్నాయని ఆయా పరిధిలో



వందలాది మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని ముంచంగిపుట్టు సి హెచ్ సి లో మాత్రమే అల్ట్రా సౌండ్ స్కెన్ కోసం గర్భిణీ స్త్రీలు వెళ్ళేవారని అయితే గత కొంత కాలం నుంచి గైనకాలజిస్ట్ డాక్టర్ లేకపోవడంతోగర్భిణీ స్త్రీలు అల్ట్రాసౌండ్ స్కెన్ టిఫ స్కాన్ కోసం పాడేరు అనకాపల్లి విశాఖపట్నం తో పాటు లాంతపుట్ ఒడిశా రాష్ట్రంలో వెళ్లే పరిస్థితి గర్భిణీ స్త్రీలకు ఏర్పడటం దురదృష్టకారం అని అల్ట్రా సౌండ్ స్కాన్ లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఒకపక్క నిండు గర్భిణీ ఇంకోపక్క ఆర్థిక పరిస్థితి అంతత ఉన్న వారు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని వెంటనే గైనకాలజిస్ట్ డాక్టరు ను నియమించి గర్భిణీ స్త్రీలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ను దారేలా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి కోరరు.ఈ కార్యక్రమంలో శోభకోట సర్పంచ్ పలసి శశి భూషన్ నాయుడు,మాజీ సర్పంచ్ లు పెనిమల రామలింగం,నారంజి ప్రసాద్,టిడిపి నాయకులు కర్ర అచ్చిబాబు,రూడి త్రినాద్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశ్యుద్ధ కార్మికుల...
# కారుణ్య నియామక పత్రాలు అందజేత


**హిందూపురం జులై 31 సూర్య న్యూస్ :** హిందూపురం శాసన సభ్యులు పద్మభూషన్ నందమూరి బాలకృష్ణ కృషితో హిందూపురం మునిసిపల్ కార్యాలయం నందు ఒప్పంద



కార్మికులుగా పనిచేస్తూ మరణించిన , రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో విధులు నిర్వహించడానికి వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించే విషయంలో పారదర్శకంగా అందించామని మున్సిపల్ చైర్పర్సన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున వెల్లడించారు. ప్రభుత్వం నుంచి 17 మందికి నియామక ఉత్తర్వులు అందించారు. అనంతరం నియామక ఉత్తర్వులు అందుకున్న కార్మికులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ లు మాట్లాడుతూ శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో గత మూడు సంవత్సరాలుగా వీరి ఉద్యోగ నియామకాలు జరగలేదని గత ప్రభుత్వం వీరిని పట్టించుకోలేదన్నారు. ఉన్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి మిగతా వారికి కూడా ఉద్యోగ అవకాశాల్లో కల్పిస్తామన్నారు. ఎక్కడా ఎవరికి డబ్బులు లేకుండా అవినీతి లేకుండా పారదర్శకంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, సుమో సీనా, హరీష్ కుమార్, శానిటరీ ఇన్స్ పెక్టర్ నిజాముద్దీన్, హెల్త్ అసిస్టెంట్ కేశవ పాల్గొన్నారు.

## జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం: బీటెక్ రవి

**పులివెందుల టౌన్ జులై 31సూర్య న్యూస్:** పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారు.



బుధవారం పులివెందుల పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత, జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. పులివెందులలో జడ్పిటిసి ఎన్నికలకు అభ్యర్థిని ఖరారు చేశామని తాము ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని, సాంప్రదాయం మేరకు టీడీపి అధిష్టానం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ జడ్పిటిసి ఎన్నికలకు మా కుటుంబం నుంచే ఎలక్షన్ కు పోటీ చేస్తామని అన్నారు, నామినేషన్ కొరకు అన్ని సిద్ధం చేసుకున్న అయితే టీడీపి అధిష్టానం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే నా భార్యను కానీ, తమ్ముడిని కానీ నిలబెడతానని తెలిపారు. కానీ పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటామని అన్నారు.

## ఆంక్షలు లేకుండా అన్నదాత సుఖీ భవ పథకం
# రైతులకు అమలు చేయాలి

**వేంపల్లె జూలై 31 సూర్య న్యూస్ :** చంద్ర బాబు ప్రభుత్వం అన్న దాత సుఖీ భవ పథకాన్ని ఆగస్టు 2 నుంచి అమలు చేయాలని నిర్ణయించడం హర్షణీయమని కాంగ్రెస్



పార్టీ నాయకులు తులసి రెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ అదే సమయంలో ఈ పథకం అమలు పై ఆంక్షలు పెట్టవద్దని ప్రభుత్వానికి తులసి రెడ్డి సూచించారు. ప్రతి రైతుకు ఏటా రూ 20 వేలు ఆర్థిక సాయం చేస్తామని కూటమి పార్టీలు తమ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నాయని, ఆ ప్రకారమే అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరం లో ఈ పథకం కింద ప్రభుత్వం ఆర్థిక సాయం చేయలేదు. ఆ మొత్తాన్ని కూడా రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే రూ 20 వేల ఆర్థిక సాయం చేయాలి. కౌలు రైతులకు కూడా ఈ పథకాన్ని అమలుచేయాలి. డీ కె టి భూముల రైతులకు వర్తింప చేయాలి. చుక్కల భూముల రైతులకు వర్తింప చేయాలి. 2024 జనవరిలో రైతు భరోసా కింద 53.58 లక్షల మంది రైతుల ఖాతాలో జమ అయింది. ప్రస్తుతం 46.50 లక్షల మంది రైతుల ఖాతాల లో మాత్రమే నగదు జమ చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అనగా 7.08 లక్షల మంది రైతుల సంఖ్య తగ్గుతుంది. ఇది సమంజసం కాదు. లబ్ధి దారుల సంఖ్య తగ్గకూడదని తులసి రెడ్డి అన్నారు.

# ఇలా.. ఐతే ఎలా మరి ...కుదరదు..!

**పి 4అమలు పై అవగాహన లేని సిబ్బందిపై ఈ డి వెంకటేశ్వర్ రావు అసహనం**

**చిన్నగొట్టిగల్లు జూలై 31 సూర్య న్యూస్:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించినప్పుడే పేదరికం లేని సమాజం ఏర్పడుతుందని



ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ డెవలప్మెంట్ సొసైటీ ఈడి వెంకటేశ్వరరావు తెలిపారు .గురువారం ఎంపీడీవో ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను అందించడానికి అర్హులను గుర్తించే విధానం, బంగారు కుటుంబాలపై సచివాలయం సిబ్బంది అవగాహనలు రికార్డుల పరిశీలన వంటి తదితర అంశాలపై ఈడి వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఈ డి వెంకటేశ్వర రావు చిన్నగొట్టిగల్లు సచివాలయ సిబ్బందిని ప్రభుత్వం అమలు చేస్తున్న యాప్లు, వాటిపై ఉన్న అవగాహన గురించి సిబ్బందిని ప్రశ్నించగా వారి నుంచి సరైన సమాధానం లేకపోవడంతో ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలు, యాప్లపై పూర్తిగా అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఇలా అయితే ఎలా మరి తమ పనితీరును మెరుగుపరచుకోకపోతే కుదరదని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అందించే సంక్షేమంతో ప్రజల మన్ననలు పొందేలా సేవలందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిడ్డయ్య డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వెంకటేష్. మరియు గ్రామ సచివాలయ సిబ్బంది రమణ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు

**మన భారతీయులందరూ గర్వించదగ్గ దేశభక్తుడు ఉద్ధం సింగ్ డా.అడ్డాల**

**కాకినాడ బ్యూరో జూలై 31సూర్య న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ శాఖ,నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్(ఎన్ ఎం ఒ)సంయుక్త ఆధ్వర్యంలో ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తీవ్రవాద స్వాతంత్ర్య సేనానిగా ప్రసిద్ధి పొందిన గొప్ప దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు సంధర్భంగా ఉద్దమ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. డాక్టర్ బి ఇ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ఉధమ్ సింగ్ గదర్ పార్టీకి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడని జలియన్‌వాలాబాగ్ మారణకాండకు ప్రతీకారంగా లండన్‌లో మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ ఓ డయ్యర్ ను చంపిన దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ మన భారతీయులందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ



కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ జలియన్వాలా బాగ్ దురాకాండ సూత్రధారి జనరల్ ఓ డయ్యర్ ను చంపి దేశభక్తిని చాటుకున్న విప్లవ వీరుడు, జాతి గర్వించదగ్గ దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ అని అన్నారు. మనకి జన్మనిచ్చినతల్లిదండ్రులు,మనకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు,మనకు అన్నం పెట్టే రైతు, మన దేశానికి సరిహద్దుల లో ప్రాణాలు పణంగా పెట్టే జవానులే మనకు నిజమైన హీరోలని అన్నారు. యువత గుండెల నిండా దేశభక్తి కలిగి ఉండాలని స్వాతంత్ర సమరయోధులను స్మరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డా అడ్డాల అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డా హర్ష వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవికి కళంకం తెచ్చిన పార్వతీపురం
# మున్సిపల్ చైర్పర్సన్

**పార్వతీపురం జూలై 31 సూర్య న్యూస్ :** పార్వతీపురం మున్సిపల్ చైర్పర్సన్ ఆ పదవికి కళంకం తెచ్చారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం





జరిగిన పార్వతీపురం మున్సిపల్ సమావేశంలో చైర్పర్సన్ తీరు దారుణంగా ఉందని మండి పడ్డారు. సమావేశానికి అధ్యక్షత వహించి అందరికీ ఆదర్శ ప్రాయంగా ఉండాల్సిన చైర్పర్సన్ సభ నుండి వాకౌట్ చేయడం విచారకరమన్నారు. చైర్పర్సన్ తన కుటుంబ సభ్యులకు నైట్ షెల్టర్ కావాలని, స్వయంగా ఆదేశాలు జారీ చేయడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయారని ఇది సభా నియమాలకు వ్యతిరేకమని విమర్శించారు. చైర్పర్సన్ గతంలోనూ పలుమార్లు ఇలాగే సభ నుండి వాకౌట్ చేసి ప్రజల చిత్కారాలు అనుభవించారని, అయినా మార్పు రాలేదని దుయ్యబట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు 154 సీట్ల నుండి కేవలం 11 సీట్లకే పరిమితం చేసిన వారిలో పరివర్తన రాలేదని మండిపడ్డారు. ప్రజలు అసహ్యహించుకుంటున్నా వారిలో ఇసుమంతైనా మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి కనీసం సీట్లు కూడా రావని జోష్యం చెప్పారు. ఇలాంటి చైర్పర్సన్ ఉండటం పార్వతీపురం ప్రజల దౌర్భాగ్యం అని ఆవేదన వెలిబుచ్చారు. ఇకనైనా ప్రవర్తనను మార్చుకుని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చైర్పర్సన్ కు సూచించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే చైర్పర్సన్ కు ఎంతో గౌరవం ఇచ్చానని, సభ నిర్వహణ బాధ్యతలు ఆమెకే అప్పచెప్పి తాను ఒక సభ్యుడుగా పక్కనే కూర్చున్నానని గుర్తు చేశారు అయినా అహంకార ధోరణితో చైర్ పర్సన్ వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని, పార్వతీపురం ప్రజలను అగౌరపరిచారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆక్షేపించారు.

# అన్నదాతకు అండగా ఉంటా..

**: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**

**విడవలూరు జూలై 31 సూర్య న్యూస్ :** కోవూరు నియోజకవర్గంలోని రైతన్నలకు అండగా ఉంటానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెప్పారు. ఆమె గురువారం నాడు



కోవూరు మండలంలోనీ ఇనమడుగు గ్రామంలో నూతనముగా నిర్మించిన హెచ్ పీసెల్ పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెల్టా నియోజకవర్గాన్ని లక్ష 75 వేల ఎకరాలు సాగు చేస్తున్న రైతన్నలకు సాగునీరు అందించడంలో ముందు ఉంటాను అన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో రైతులు పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసి 24 గంటల్లోనే వారి అకౌంట్లోకు నాగతో జమ చేయడం జరిగిందన్నారు. పడుగు పాడు సొసైటీ రైతులను అభివృద్ధి చేయడంలో ముందున్నానన్నారు. జెట్టి గోపిరెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ లాభాల బాటలో నడుస్తుందన్నారు. రైతులు ప్రజలు వాహనదారులు ఈ పెట్రోల్ బంకు పురోభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొల్లా సుధాకర్ రెడ్డి, ఇంత మల్లికార్జురెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్ల రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టపర్తి లో పరిశ్రమలు స్థాపించి...
# యువతకు ఉపాధి కల్పిస్తాం

**పుట్టపర్తి జులై 31 సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం సహకారంతో శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో పరిశ్రమల స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు.




నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపికైన అనంతరం మాధవ్ రాయలసీమ పర్యటనలో భాగంగా సత్య సాయి జిల్లా కు ఆయన గురువారం విచ్చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నానని అందులో భాగంగా ప్రభుత్వం మరచిన సమస్యలను, నాయకులు కార్యకర్తల సమన్వయం. స్థానిక సమస్యలు గుర్తించడం కార్యవర్గ ఎంపిక పార్టీలోకి చేరికలను తదితర అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని, ముఖ్యంగా సత్య సాయి జిల్లాలో పరిశ్రమల స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు ఉమ్మడి జిల్లాలలో వందల తోటల పెంపకం విరివిగా సాగుతోందని అందుకు సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రాష్ట్ర అభివృద్ధి తోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారమైతామని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మామిడి పండ్లు విరివిగా పండుతాయని దానికి సంబంధించి మంచి రేటు వచ్చే విధంగా చర్యలు తీసుకుని దానికి సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు, ఐటీ రంగ పరంగా పుట్టపర్తిని అభివృద్ధి చేస్తామని, ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని, లేపాక్షి ,పెనుకొండ, గుత్తి తరహాలో టూరిజం డెవలప్మెంట్ చేస్తామని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా మార్పు విషయంలో ఎలాంటి హామీలు ఇవ్వలేదని, ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, జిల్లా మార్పు విషయం ప్రభుత్వం దానిపై ప్రాథమికంగా చర్చ జరిగిన అనంతరం భౌగోళిక పరిస్థితులను ఆసరాగా తీసుకొని మార్పులు చేర్పులు ఉంటాయే తప్ప ఎలాంటి నిర్ణయాలు తీసుకోరని, తెలిపారు. అంతకుమునుపే ఆర్ వి జానకి రామయ్య కళ్యాణ మండపంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు మాధవతోపాటు, మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , చంద్రమౌళి జిల్లా ఇన్చార్జి బాలకృష్ణ యాదవ్ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి, రమణమూర్తి, రమేష్ రెడ్డి, తలుపుల గంగాధర్ ,అమర దేవేంద్ర, హరికృష్ణ గౌడ్ ,సాకే ఓబులేసు మీడియా కోఆర్డినేటర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ సహజం : చైర్మన్ గోపాల్

**నందవరంజులై 31 సూర్య న్యూస్:** ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ సహజమని, నందవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ధర్మాపురం గోపాల్ అన్నారు. గురువారం నందవరం లో స్థానిక సొసైటి కార్యాలయంనందు సెక్రెటరీగా ఉద్యోగం చేస్తున్నటువంటి సుదర్శనం పదవి విరమణ పొందిన ఆయనకు సొసైటీ చైర్మన్ గోపాల్ ,టిడిపి నాయకులు, సొసైటీ సంఘం సిబ్బంది. ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సెక్రటరీ సుదర్శనం మాట్లాడుతూ. చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రతి ఉద్యోగికి మంచి గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఉద్యోగి అంకితం భావంతో పనిచేయాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ భీమ శేఖర్, మహేష్ , మండల కన్వీనర్ కాసిం వలి, జనసేన అధ్యక్షుడు ఎల్లప్ప, సొసైటీ సిబ్బంది వేణుగోపాలరావు, ప్రతాప్, వీరేష్, మల్లికార్జున, భరత్ ,తదితరులు పాల్గొన్నారు.





# రైల్వే కోడూరులో బగ్గుమన్న రైతన్నల ఆవేదన

**సిండికేట్ వ్యాపారాన్ని అరికట్టాలి**

**రైల్వే కోడూరు జూలై 31 సూర్యన్యూస్:** పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున బొప్పాయి రైతులు తమకు అన్యాయం జరుగుతుందని వరిగడ్డి వేసి నిప్పంటించి నిరసన తెలియజేశారు. వివరాలకు వెళితే ఈ సంవత్సరం బొప్పాయి పంట కోతకు వచ్చేసరికి టన్ను 16 వేల రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. అయితే రోజు రోజుకి బొప్పాయి ధర దళారులు ఇతర రాష్ట్రాల సేట్ లతో కుమ్మక్కై రేటును అమాంతం టన్ను ఏడువేల రూపాయలకు తగ్గించడంతో రైతన్నకు కడుపు మండి ఒక్కసారిగా ఆవేశం కట్టలు తెంచుకొని గురువారం ఉదయం తెల్లవారుజామున రైతులు తమకు న్యాయం చేయాలి అంటూ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి వరిగడ్డికి నిప్పట్టించి నిరసన తెలియజేశారు. ఐదు మండలాల నుండి వేలకొద్దీ బొప్పాయి రైతులు రైల్వే కోడూరు పట్టణానికి చేరుకొని తమ నిరసన తెలియజేస్తే సరికి ఆగ్రహం కట్టలు తెంచుకోవడంతో బొప్పాయి దళారీలు వ్యాపారులు పారిపోవడం జరిగింది. పరిస్థితులు చేయి దాటిపోవడంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు సమస్యను సద్దుమణిగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ స్పందించి మార్కెటింగ్ శాఖ అధికారులను స్థానిక పోలీస్ అధికారులను సమన్వయం చేసి రైతులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక తహసిల్దార్






మరియు మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంగా రైతులతో దళారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బొప్పాయి రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. బొప్పాయి రైతులకు భరోసానిచ్చిన ముక్కా రూపానంద రెడ్డిరైతులతో మాట్లాడడానికి సమావేశానికి విచ్చేసిన టిడిపి నియోజకవర్గ బాధ్యులు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి రైతులకు భరోసానిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని హామీ ఇస్తూ సమావేశం నుండి జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు చరవాణి ద్వారా మాట్లాడుతూ సార్ రైల్వే కోడూరులో బొప్పాయి రైతులు కనీసం మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే దళారీ వ్యవస్థ ద్వారా ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయంపై తమరు చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరగా ప్రతి ఒక్క విషయాన్ని నేను పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని శుక్రవారం స్వయంగా నేనే రైల్వే కోడూరుకు విచ్చేసి రైతులతో మాట్లాడుతానని కలెక్టర్ తెలపడంతో రైతులు ఆనంద వ్యక్తం చేశారు. ఏది ఏమైనాప్పటికీ దళారి వ్యవస్థ ముసుగులో మొన్న మామిడి రైతును నేడు బొప్పాయి రైతులు కోలుకోలేని దెబ్బతీస్తున్న ఈ దళారి మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని రాజకీయ ప్రముఖులు విశ్లేషకులు తెలియజేశారు.

సూర్య
శుక్రవారం 01 ఆగస్టు, 2025

# యువత ఎయిడ్స్ బారిన పడొద్దండి

**ప్రిన్సిపల్ విశ్వనాథ్ నాయక్**

**అవగాహనతో నిశ్శబ్దాన్ని చేదిద్దాం - లెక్చరర్ నాగరాణి**

**చిన్నగొట్టిగల్లు జూలై 31 సూర్య న్యూస్:** ఎయిడ్స్ వంటి ప్రాణాంతకమైన వ్యాధి బారిన పడద్దని చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్ నాయక్





విద్యార్థులకు సందేశం ఇచ్చారు. గురువారం ప్రిన్సిపాల్ విశ్వనాథ్ నాయక్ ఆధ్వర్యంలో భాకరాపేట వైద్య సిబ్బంది రెడ్ రిబ్బన్ క్లబ్ ను ఏర్పాట్లు చేసి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహనలు విద్యార్థులకు కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకురాలు నాగరాణి మాట్లాడుతూ అసురక్షితమైన లైంగిక విధానాలతోను , ఈ వ్యాధి బారిన పడిన వారి రక్తాన్ని ఇంకొకరికి మార్పిడి చేసినను, వారికి వాడిన ఇంజక్షన్ సూదులను ఇంకొకరికి వాడినను ఈ ఎయిడ్స్ వ్యాధి ఒకరి నుంచి ఇంకొక్కరికి సంక్రమిస్తుందని అన్నారు. ఈ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన లేని ఎంతోమంది యువత ఎయిడ్స్ బారిన పడి తమ జీవితాలను అర్ధాంతరంగా పోగొట్టుకుంటున్నారని ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. చాప కింద నీరులా నిశ్శబ్దంగా వ్యాప్తి చెందుతున్న ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతోవ్యాధి బారిన పడకుండా మేలుకొందామని ఆమె విద్యార్థులకు సూచించారు. లెక్చరర్ సుధా మాట్లాడుతూ యువత వ్యాధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించినప్పుడే వ్యాధులకు దూరంగా ఉండగలమని తెలిపారు. భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ వసంతకుమారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారిలో క్రమరహిత జ్వరము తరచూ విరోచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనబడతాయని అన్నారు. లైంగిక యుద్ధ వీరులకు కండోమ్ లే రక్షణ కవచాలని తెలుపుతూ,కండోమ్ల యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు.

## ప్రతి ఒక్కరు సొంతింటి కలను

# నెరవేర్చుకోవాలి

**- వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్రెడ్డి**

**హొళగుంద జూలై 31 సూర్య న్యూస్:** మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన వైకాపా సర్పంచ్ విరుపాక్షి రెడ్డి తమ గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న





గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల అని, జీవితంలో ప్రతి ఒక్కరూ సొంతింటి కలను నెరవేర్చుకొని, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. సొంతింటి కల పేదలకు భారం అవుతుందని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇచ్చారని, రాజన్న రాజ్యంలో ఇల్లు లేని వారికి ఇళ్లను నిర్మించి మన రాష్ట్రంలో కొన్ని లక్షల ఇండ్లను పేదలకు అందించిన ఘనత ఒక్క రాజశేఖర్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హొలిగేర కేశం వెంకట రెడ్డి, సర్పంచ్ వెంకట రెడ్డి, సర్పంచ్ వెంకట రామ్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి,ఎంపీపీ తనయుడు ఈషా, ఎం.పి.టి.సి. లక్ష్మీ కాంత్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి,ఐనకల్లు రామిరెడ్డి, కొత్తూరు మల్లికార్జున రెడ్డి, కురువ రంగస్వామి, యటకల్లు శ్రీనివాస రెడ్డి, రవి కుమార్ రెడ్డి, మోదీన్ బాషా, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నాగ భూషణ్ రెడ్డి,మల్లి, శేషప్ప, శ్రీనివాస్ రెడ్డి,తిరుమల రెడ్డి,మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో

## ఘనంగా బీసీ సెల్ అధ్యక్షులు గొర్లి మాధవరావు

# జన్మదిన వేడుకలు

**పార్వతీపురం జూలై 31 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్, పార్వతీపురం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు గొర్లి మాధవరావు జన్మదినోత్సవాన్ని





పురస్కరించుకుని ఈ రోజు స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సమక్షంలో వారి క్యాంప్ కార్యాలయం వద్ద వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పుట్టిన రోజు వేడుకల కార్యక్రమంలో పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే జోగారావు పుష్ప గుచ్ఛం అందచేసి మాధవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ దీర్ఘాయిస్సుతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ప్రజా ప్రతినిధులు చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైఎస్ చైర్మన్ యిండుపూరు గుణ్ణేశ్వరరావు, కౌన్సిలర్ సభ్యులు చీకటి అనురాధ, సంఘంరెడ్డి లక్ష్మీ పార్వతి, సువ్వాడ లావణ్య, ఎడ్ల త్రినాథ, నేతాజీ, సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపార విద్యా సంస్థలు అధినాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన హుస్సేన్ నాయక్

**మహబూబాబాద్ జులై 31 సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను జాతీయ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అభినందించారు.ఇటీవల జరిగిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో రిలేటవిస్టిక్ ఆస్ట్రానమీ అనే అంశంపై పరిశోధన చేసి ప్రాజెక్టును సమర్పించిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం లభించింది.ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంతటి చిన్న వయస్సులో అంతరిక్షానికి సంబంధించిన ప్రాజెక్టులు చేసి నాసాకు పంపడం అభినందనీయం అన్నారు.కష్టపడి చదివితే ఎంతటి గమ్యాన్ని అయినా సులువుగా చేరుకోవచ్చు అని,క్రమశిక్షణతో నేర్చుకున్న విద్యాబుద్ధులు అన్నింటినీ దేశాభివృద్ధికి ఉపయోగించాలన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య విద్యార్థులను ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఏజీఎం చేతన్,స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ అకాడమిక్




కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి, గౌతమి తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మదార్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి,డీన్ నరేష్,నాసా ఇంచార్జి కాశీ విశ్వనాథ్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహానాజ్,టెన్త్ ఇంచార్జి మురళి,ఏవో సుధాకర్, యాకయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని ఆంక్షలు పెట్టిన జగన్ ఆదరణను

# ఎవరూ అపలేరు

**వైకాపా యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు పఠాన్ రహమతుల్లా ఖాన్**

**వేంపల్లె జూలై 31సూర్య న్యూస్:** అరచేతిలో సూర్యకిరణాలని ఎలా ఆపలేమో, అలా జగన్మోహన్ రెడ్డి రాకను కూడా ఎవరూ ఆపలేరని వైసిపి కడప యువజన విభాగ



ఉపాధ్యక్షులు రహంతుల్లా ఖాన్ పేర్కొన్నారు. గురువారం వేంపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా, కేసులు పెట్టిన జగన్ కోసం ప్రజలు ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగన్ రాకతో నెల్లూరు నగరం కిక్కిరిసిపోయింది. రోడ్లన్నీ ప్రజలతో నిండిపోయాయి. ప్రతి వీధిలోనూ, ప్రతి మలుపులోనూ జగనన్న నినాదమే వినపడుతోందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వేసిన ఆంక్షలు, పోలీసు బెదిరింపులు, ప్రజలను అణగదొక్కే ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని అన్నారు. జగన్ కు మద్దతుగా నిలబడాలని వేలాదిగా జనం తరలివచ్చారని అన్నారు. ప్రజల ఆదరణ జగన్ కు ఉందని మరోసారి నిరూపణ అయిందన్నారు. రోడ్లన్నీ తవ్వి ప్రజలను రానివ్వకుండా ఎన్ని అవంతరాలు సృష్టించిన, ఆంక్షలు పెట్టిన జగన్ కోసం జనం పరితపించి జై జగన్ అంటూ నినాదాలతో స్వాగతం పలికారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇటువంటి అరాచకాలు ఎన్ని సృష్టించిన జగన్మోహన్ రెడ్డికి మేలే జరుగుతుందని, ప్రజలంతా జగన్ వైపే ఉన్నారని రహంతుల్లా ఖాన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు కత్తులూరు విశ్వనాద్ పాల్గొన్నారు.

## సముద్ర తీరాన్ని పరిశీలించిన తహసిల్దార్

**విడవలూరు జూలై 31 సూర్య న్యూస్ :** సునామి హెచ్చరికలు జారీ చేయడంతో గురువారంనాడు విడవలూరు తాసిల్దార్ కే చంద్రశేఖర్ రామతీర్థం పాతూరు సమీపంలోని



సముద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆ ప్రాంతంలోని మత్స్యకారులను సముద్రంలోకి వెళ్ళవద్దని ఆయన సూచించారు. ఆయన వెంట ఆర్ఐ విఆర్ఓ వీఆర్ఏలు ఉన్నారు.

## విద్యార్థులకు సామాజిక అంశాలపై...

# అవగాహన కలిగి ఉండాలి : కాకర్ల సరస్వతి

**గుంతకల్లు జూలై 31 సూర్య న్యూస్ :** విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని హెచ్.ఆర్.ఏ.జే ఆంధ్రప్రదేశ్ మహిళ అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి అన్నారు. అనంతపురం జిల్లా పుట్లూరు కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు చాలా అప్రమత్తంగా



ఉండాలని, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ లాంటి యాప్స్ సైబర్ నేరాలు తెలియని వారితో పరిచయాలు పెంచుకోవద్దని, భవిష్యత్తులో మీరు మంచి గమ్యం చేరాలంటే మీ చదువే మీకు మార్గం చూపిస్తుందని తెలిపారు. సైబర్ నేరాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే,రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చి దిద్దవచ్చని అన్నారు. తల్లి దండ్రి లేని విద్యార్థినిలు ఉంటే మాకు తెలియజేయండి మా ఆర్గనైజింగ్ ద్వారా వారికి చదువుకు సంబంధించిన ఏ విధమైన సహాయం అయినా చేస్తామని ఆమె తెలియజేశారు.అలాగే అనంతపురం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుత్తా భాస్కర్ నాయుడు మాట్లాడుతూ పిల్లలకు సమాజం లో జరిగే సామాజిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అని అన్నారు.అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ మానవహక్కుల సంఘం అంటే మాకెంతో గౌరవమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుపాటి కర్ణ కుమార్, శంషాద్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్ఐ మహేష్

**రైల్వే కోడూరు జూలై 31 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి క్రాస్ రోడ్ ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ బాబు ముగ్గురు వ్యక్తులు మోటార్ బైక్ లో వెళుతుండగా వారిని అదుపులోకి



తీసుకొని మోటార్ బైక్ పై ముగ్గురు వెళ్లరాదు లైసెన్స్ లేకుండా బండ్లు నడిపితే వాహనదారుల పైన బైకును నడిపినవారి పైన జరిమానా విధించడం జరిగింది వాహనాదారుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై తెలియజేశారు. వారితోపాటు పోలీస్ సిబ్బంది మల్లీ పాల్గొన్నారు

## విప్లవ ఉద్యమంలో నిబద్ధత కలిగిన

# కమ్యూనిస్ట్ కార్యకర్త కామ్రేడ్ లింగన్న

**కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య**

**మహబూబాబాద్ జులై 31 సూర్య న్యూస్:** విప్లవోద్యమంలో నిబద్ధత కలిగిన విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తగా కామ్రేడ్ లింగన్న పని చేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రా మయ్య అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడుతు కామ్రేడ్ లింగన్న తన 20వ సంవత్సరంలోనే పార్టీలో చేరి పూర్తి కాలం కార్యకర్తగా పని చేశాడని,కొద్ది రోజుల్లోనే ప్రతిఘటనా దళాల్లో చేరడని,తన క్రమశిక్షణ,దృఢదీక్షతో దళ కమాండర్ స్థాయి బాధ్యతలు నిర్వహించాడని వక్తలు కీర్తించారు.క్రమ క్రమంగా ఎదిగి రాష్ట్ర నాయకుడి అయి పార్టీలో సిద్ధాంత పరంగా తన అధ్యయనాన్ని అభివృద్ధి చేసుకున్నాడని వారు అన్నారు.రాజకీయాలలో నిలకడగా సుదీర్ఘ కాలం ప్రయాణించి క్రమ శిక్షణకి మారు పేరుగా మారాడన్నారు. పార్టీ విధానాలను ఉక్కు క్రమశిక్షణ గల సైనికుని వలే అమలు చేశాడనీ,ఆదివాసీల సమస్యలపై ముఖ్యంగా పోడు భూములు గిరిజన ప్రజలకే దక్కాలని పోరాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అడవి చట్టాలకు వ్యతిరేకంగా పోడు రైతులను ఏకం చేసి వాటి రక్షణ కోసం బలమైన





ఉద్యమాన్ని నిర్మించడానికి అహర్నిశలు కృషి చేశాడని,అందుకే కామ్రేడ్ లింగన్న భూమిలో విత్తనంలా ప్రజల గుండెల్లో హత్తుకుపోయాడని వారు తెలిపారు.రోళ్లగడ్డలోని పండగట్టులో పోలీసులు లింగన్న దళంపై కాల్పులు చేయగా లింగన్న కాలికి తూటా తగిలి తప్పించుకోలేకపోయాడని, క్షతగాత్రుడయిన లింగన్న ను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అని బూటకపు మాటలు చెప్పారని వారు విమర్శించారు.అధికార మార్పిడి జరిగి 70 సం.లు గడిచినా ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో పాలకవర్గాల ఉన్నాయని,నేటి బీజేపీ ప్రభుత్వం విదేశీ పెట్టుబడిదారులకు, భూస్వాములకి,కోటీశ్వరులకి ఊడిగం చేస్తుందని వారు దుయ్యబట్టారు.ప్రజల హక్కులను కాలరాస్తున్న క్రమంలో,ప్రశ్నించిన వారిని నిర్బంధిస్తు,ప్రజల ప్రాథమిక హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడడమే ప్రతిఘటనా పోరాట యోధుడు కా.లింగన్న కి ఇచ్చే నిజమైన నివాళి వారు అన్నారు.ఈ సంతాప సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా.జెవి చలపతిరావు, కా.కే.గోవర్ధన్,కా.గౌని ఐలయ్య లు ప్రసంగించారు.వర్ధంతి కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల వెంకన్న,మోకాళ్ళ మురళీ కృష్ణ,బండారి ఐలయ్య,నందగిరి వెంకటేశ్వర్లు,జడ సత్యనారాయణ,ఊకే పద్మక్క, పుల్లన్న,సక్రు,లింగ్యా,శ్రీశైలం,గుజ్జు దేవేందర్, శివ్వారపు శ్రీధర్, తుడుం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు

# దరఖాస్తు గడువు పెంపు

**పొడిగించిన గడువును యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా**

**పులివెందుల టౌన్ జులై 31సూర్య న్యూస్:** ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇక హజ్ యాత్రకు వెళ్లాలనుకునేవారు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్‌కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందజేస్తుందని గుర్తు చేశారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.



### ఆగస్టు 2న న్యాయసేవ సదస్సును...

# విజయవంతం చేయండి:ఆర్డీఓ కె.మాధవి

**ఎన్టీఆర్ బ్యూరో జులై 31 సూర్య న్యూస్:** జిల్లా పరిధిలో 2025జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా యంత్రాంగం సంయుక్తంగా నూతన తరహా న్యాయ సేవల శిబిరాన్ని (న్యూ మాడ్యుల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్) లో భాగంగా ఆగస్టు 2వ తేదిన న్యాయ సేవా సదస్సును విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని తిరువూరు ఆర్డీఓ కె.మాధవి తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న న్యాయ సేవా సదస్సుకు చేపట్టవలసిన ఏర్పాట్లపై గురువారం తిరువూరు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ మాధురి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆగస్టు 2వతేదిన ఏ కొండూరు మండలం గోపాలపురంలోని ఎస్ఎన్ కన్వెన్షన్ హాలులో న్యాయ సేవా సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, మాదక ద్రవ్యాల నిరోధకం వంటి పలు అంశాల పై చర్చించడం జరుగుతుందన్నారు. దీనితో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై లబ్దిదారులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న శాఖల చెందిన అధికారులు పథకాల సంక్షిప్త సమాచారంతో స్టాల్స్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ స్కీం 2015, అవేర్నెస్, సపోర్ట్, హెల్ప్ అండ్ యాక్షన్ (ఆషా)2025, డ్రగ్స్ అవేర్నెస్ వెల్నెస్ నావిగేషన్ స్కీం 2025, తో పాటు గవర్నమెంట్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సదస్సులో మాదకద్రవ్యాల వినియోగం వలన ఎదురయ్యే సమస్యలు మాదకద్రవ్యాల నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కలిగించడంతో పాటు బాధితులకు చట్టాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆమె తెలిపారు.రెవెన్యూ, పోలీస్, డిఆర్‌డిఏ, పంచాయతీరాజ్ , మున్సిపల్ కార్పొరేషన్, స్త్రీ శిశు సంక్షేమం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతుల సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, విద్య, వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి సదస్సును జయప్రదం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ కే మాధురి కోరారు.



### భారీ భవంతుల నిర్మాణం పనులు

# వెంటనే నిలిపి వేయాలి

**రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ**


**మణుగూరు జులై 31 సూర్య న్యూస్:** మండల పరిధిలోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగులు నివాసం కొరకు నిర్మాణం చేసే క్వాటర్లు 1/70 యాక్టుకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. గురు వారం రేణుక క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బిటీపీఎస్ ఉద్యోగుల కోసం 12 అంతస్తుల బిల్డింగ్ నియమ నిబంధనలు పాటించకుండా 1/70 యాక్టు ఏజెన్సీ ప్రాంతంలో ఎలా నిర్మాణం చేస్తారని ఆమె ప్రశ్నించారు. సింగరేణి బ్లాస్టింగ్ ఏరియాలో భారీ భవంతులకు అనుమతులు లేవని, అలా నిర్మించడం ద్వారా కూలిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగక ముందే ఇటువంటి కట్టడాలను తక్షణమే నిలిపివేయాలని మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, సాంబాయిగూడెం పంచాయితీ కార్యదర్శులకు, వినతి పత్రాలు అందజేశామని మీడియా కు తెలిపారు. ఈ సమస్యపై భద్రాచలం ఐటిడిఏ పిఓ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఏజెన్సీ యాక్టు ప్రకారం రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళల మండలి సభ్యులు ఎండీ శబనా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, నాంపల్లి రమణ, దేరాగుల సుజాత, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజా తదితరులు పాల్గొన్నారు.



### వేద విద్యార్థుల సేవలు సమాజానికి...

# అందేలా చర్యలు : ఈవో శీనా నాయక్

**విజయవాడ జులై 31 సూర్య న్యూస్:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) వి.కె. సీనా నాయక్ ఈరోజు విజయవాడలోని పోరంకిలో ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర వేద విద్యాలయం (వేద పాఠశాల)ను సమగ్రంగా తనిఖీ చేశారు. సమాజహితం కోరే వేద విద్యార్థులకు అత్యుత్తమ భోధన అందించి, భవిష్యత్ తరాలకు వేదముల సారాంశాన్ని అందించడానికి శ్రీ కనకదుర్గ అమ్మ వారి దేవస్థానం కట్టుబడి ఉందని ఈవో శీనా నాయక్ అన్నారు.గురు వారం మధ్యాహ్నం ఆకస్మికంగా దేవస్థానం వేద పాఠశాల సందర్శించి, అక్కడ పరిస్థితి గమనించారు.విద్యార్థులకు పాఠాలు అర్థం అవుతున్నాయా, గురువులు భోధించిన పాఠాల వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టీ పరిశీలించి, సంతకం చేశారు.విద్యార్థులను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులతో మాట్లాడి, సౌకర్యాలు గురించితెలుసుకున్నారు.విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, సౌకర్యాలు తక్షణమే ఏర్పాటు చేయవలసినదిగా సిబ్బందిని ఆదేశించారు.



### ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

# మున్షి ప్రేమ్ చంద్ జయంతి వేడుకలు

**గుంతకల్లు జులై 31 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్. కే. పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) గుంతకల్లులో హిందీ శాఖ ఆధ్వర్యంలో మున్షి ప్రేమ్ చంద్ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఏ. లక్ష్మయ్య మాట్లాడుతూ మున్షి ప్రేమ్ చంద్ గొప్ప కవి, రచయిత. ఆయన హిందీ మరియు ఉర్దూ భాషలలో రచనలు చేశారు. ఈయన రాసిన రెండు నవలలు సినిమాలుగా కూడా వెలువడ్డాయని తెలిపారు. కవులను గుర్తు చేసుకోవడం వారి రచనలను సమాజంలోకి తీసుకెళ్లడం భాషావేత్తల ప్రధాన కర్తవ్యం తెలిపారు. హిందీ సాహిత్యంలో ప్రేమ్ చంద్ నవలలు, కథలు, మరియు వ్యాసాలు రాసి ప్రసిద్ధి చెందారు. మున్షి ప్రేమ్ చంద్ నవలల మీద నేటికి కూడా విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయని విద్యార్థులకు సూచించారు. హిందీ ఉపన్యాసకులు డాక్టర్. గట్టి రామకృష్ణ మాట్లాడుతూ హిందీ సాహిత్యంలో ప్రేమ్ చంద్ ఒక మైలురాయి. ఆయన తన విద్యాభ్యాసాన్నంతా పారసీ భాషలో అభ్యాసం చేసినప్పటికీ తన రచన సాహిత్యాన్ని మాత్రం స్వాతంత్రోద్యమ సమయంలో ఉర్దూ భాషలోనూ, హిందీ భాషలోనూ అనేక రచనలు చేసి సామాజిక చైతన్యాన్ని నింపారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవిశంకర్ శర్మ, ఉర్దూ అధ్యాపకులు జహ్రుల్లా, హిస్టరీ అధ్యాపకులు కే. గోపి నాయక్, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## తుమ్మల బాపయ్య విద్యార్థులకు రోల్ మోడల్ : యార్లగడ్డ

**గన్నవరం జులై 31 సూర్య న్యూస్ :** తనతోపాటు ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి ఉన్నతికి కారణమైన రిటైర్డ్ లెక్చరర్ తుమ్మల బాపయ్య విద్యార్థులకు రోల్ మోడల్ అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. తుమ్మల బాపయ్య సంస్మరణ కార్యక్రమం విజయవాడలోని ఫన్ టైం క్లబ్ లో గురువారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ తుమ్మల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రసాయన శాస్త్రాన్ని చాలా చక్కగా అర్థమయ్యే రీతిలో బోధించేవారు అని గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల సందేహాలను విడమర్చి చెప్పే వారని ఆయన బోధన వల్ల విద్యార్థులకు రసాయన శాస్త్రం అంటే ఆసక్తి కలిగేదని చెప్పారు. తుమ్మల లేరన్న నిజాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందని పేర్కొన్న ఆయన బాపయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





### కొద్దిపాటి వర్షానికి జలమైపోతున్న

# ఆర్ అండ్ బి రోడ్లు

**తాళ్ళపూడి జూలై 31సూర్య న్యూస్ :** పట్టణంలో మెయిన్ రోడ్డు( ఆర్ అండ్ బి రోడ్డు) కొద్దిపాటి వర్షానికి ప్రక్కిలంక డాక్టర్ కృష్ణ రావు హాస్పిటల్ దగ్గర నుండి తాళ్లపూడి మెయిన్ సెంటర్ గడియారం సెంటర్ వరకు( సాయి తేజ థియేటర్ కి వెళ్లే దారి వరకు) చుట్టుపక్కల షాపుల వాళ్ళు మట్టితో గ్రావలతో మెరకలు చేసేందువల్ల డ్రైనేజ్ లకు నీరు నడవక రోడ్లపైనే నిలిచిపోవడం వలన ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు మునిగి దారి కనబడక ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది పడిపోవడం దెబ్బలు తగలడం జరుగుతుందని ఈ విషయమై ఎన్నోసార్లు వార్తలలోకి ఎక్కినగాని సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం మని , తాళ్లపూడి మెయిన్ సెంటర్ నుండి గోపాలపురం ,దొండపూడి మరియు పోలవరం తదితర గ్రామాల నుండి తాళ్లపూడి మార్కెట్ వరకు వస్తూ ఉంటారు. అలాంటి తాళ్లపూడిలోని మెయిన్ రోడ్డు విషయంలో సంబంధిత అధికారులు కూడా పట్టించుకోకపోవడం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అని ప్రజలు అంటున్నారు . ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కల్పించుకొనిశక ఆర్ అండ్ బి రోడ్డు విషయంలో ప్రజలకు మరియు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారని ఈ విషయమై ప్రభుత్వానికి,ప్రజా నాయకులకు తెలపాలని గ్రామ ప్రజలు మరియు వ్యాపారస్తులు కోరుతున్నారు.



## శ్రీ శ్రీ శ్రీ సద్గురు గుడికల్లు అల్లిపిరా భజన మందిరానికి భూమి పూజ

**స్థలాన్ని దానమిచ్చి దాతృత్వం చాటుకున్న దాతలు**

**యాడికి జులై 31 సూర్య న్యూస్:** మండల కేంద్రం లింకు రోడ్డు సమీపంలో గుడికల్లు శ్రీ అల్లి పీరా భజన మందిరానికి యాడికి మండల కేంద్రానికి చెందిన చారు గుండ్ల వెంకటరమణ, రాయల చెరువు గ్రామానికి చెందిన హాజీవలీ 25 సెంట్ల స్థలాన్ని గుడికల్లు శ్రీ అల్లి పీరా భజన మందిరానికి స్థలాన్ని దానంగా ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు. గురువారం స్థల దాతలు, భక్తులతో కలిసి భజన మందిరానికి భూమి పూజ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ గౌడ్, కోదండ రాముడు, ఆదినారాయణ ,రామ్మూర్తి నాయుడు, నబి రసూల్ ,బండారు రాఘవ, మహేశ్వర్ రెడ్డి , సిలార్ సాబ్, దస్తగిరి పాల్గొన్నారు.





# నాటు సారాయి బట్టీలపై ఎక్సైజ్ దాడులు

**చింతలపూడి జూలై 31 సూర్య న్యూస్:** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ,ఏలూరు బి.శ్రీలత ,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్, కె.వి.ఎన్.ప్రభు కుమార్ ,మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు ఏ.ఆవులయ్య ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో టి.నర్సాపురం మండలం బండివారిగూడెం గ్రామము లో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా పోకాల రామ లక్ష్మీ వద్ద నుండి (2) లీటర్లు నాటు సారాయి స్వాధీన పరచుకొని , ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది.అలాగే ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి.ఐ. భోగేశ్వర రావు మరియు వారి సిబ్బంది చింతలపూడి మండలం తిమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా పిన్నిబోయిన శ్రీనివాస రావు అను వ్యక్తి వద్ద నుండి (2) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది మరియు అతనికి నాటు సారాయి సరఫరా చేసిన దేశవరం గ్రామము నకు చెందిన కనిపేడ రవి కుమార్ అను వ్యక్తి అని విచారణ లో తెలగ , సదరు వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది.ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సీఐ పి. అశోక్, ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు లు పాల్గొన్నారు.



## వచ్చేనెల 2వ తేదీన అత్య-పత్య ఎంపిక పోటీలు

**పాణ్యం జులై 31సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని విజయానికేతన్ పాఠశాలలో ఆగస్టు రెండవ తేదీన అండర్ 17 జిల్లా స్థాయి అత్య-పత్య ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్టు కర్నూలు జిల్లా అత్య-పత్య సంఘం అధ్యక్షుడు నాగరత్నమయ్య, విజయా నికేతన్ స్కూల్ డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి సంయుక్తంగా తెలియజేశారు. ఆసక్తి గల క్రీడాకారులు పోటీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.మరిన్ని వివరాలకోసం 9393855460 సంప్రదించగలరు.




### ఎన్ని ఆంక్షలు పెట్టిన జగన్ ఆదరణను

# ఎవరూ అపలేరు

**వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్**

**నంద్యాల జులై 31 సూర్య న్యూస్:** అరచేతిలో సూర్యకిరణాలని ఎలా ఆపలేమో, అలా జగన్మోహన్ రెడ్డి రాకను కూడా ఎవరూ ఆపలేరని నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ పేర్కొన్నారు. పత్రికా ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా, కేసులు పెట్టిన జగన్ కోసం ప్రజలు ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగన్ రాకతో నెల్లూరు నగరం కిక్కిరిసిపోయింది. రోడ్లన్నీ ప్రజలతో నిండిపోయాయి. ప్రతి వీధిలోనూ, ప్రతి మలుపులోనూ జగనన్న నినాదమే వినపడుతోందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వేసిన ఆంక్షలు, పోలీసు బెదిరింపులు, ప్రజలను అణగదొక్కే ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని అన్నారు. జగన్ కు మద్దతుగా నిలబడాలని వేలాదిగా జనం తరలివచ్చారని అన్నారు. ప్రజల ఆదరణ జగన్ కు ఉందని మరోసారి నిరూపణ అయిందన్నారు. రోడ్లన్నీ తవ్వి ప్రజలను రానివ్వకుండా ఎన్ని అవంతరాలు సృష్టించిన, ఆంక్షలు పెట్టిన జగన్ కోసం జనం పరితపించి జై జగన్ అంటూ నినాదాలతో స్వాగతం పలికారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇటువంటి అరాచకాలు ఎన్ని సృష్టించిన జగన్మోహన్ రెడ్డికి మేలే జరుగుతుందని, ప్రజలంతా జగన్ వైపే ఉన్నారని సోమశేఖర్ పేర్కొన్నారు.



# అంకితభావంతో పనిచేశారు మీ సేవలు చిరస్మరణీయం జిల్లా ఎస్పీ

**పుట్టపర్తి జులై 31 సూర్య న్యూస్ :** అంకితభావం నిబద్ధతతో జిల్లా పోలీస్ కార్యాలయంలో డిపిఓలో పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారని, జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిపిఓలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేసి పదవి విరమణ పొందిన నాగరాజు ని జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు సిబ్బందికి బాగా సహకరించి తన విధులు చక్కగా నిర్వహించారని మీరుఅందించిన సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు.విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు తెస్తాయన్నారు. విధి నిర్వహణలో మీరు అందించిన సేవలు ఉద్యోగులందరూ పెట్టుకోవాలన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.సహచర ఉద్యోగులందరూ ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో, ఏవో సుజాత, సూపర్డెంట్ లు మల్లికార్జున సరస్వతి, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, సీసీ చిరంజీవి ,డి సి ఆర్ బి సి ఐ శ్రీనివాసులు ,ఆర్.ఐ లు వలి ,మహేష్ ఉమ్మడి జిల్లాల డిపిఓ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.




సూర్య

శుక్రవారం 01 ఆగస్టు, 2025

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ
# తప్పనిసరి

**పదవి విరమణ పొందిన లెక్కల మాస్టారును ఘనంగా సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం**

**రుద్రవరం జూలై 31 సూర్య న్యూస్:** ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ అన్నారు. రుద్రవరం ఉన్నత పాఠశాలలో లెక్కలు మాస్టారుగా విధులు




నిర్వహిస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సోమగౌని వెంకటరమణ గురువారం పదవి విరమణ చెందారు. ఈ సందర్భంగా పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రధానోపాధ్య యుడు వెంకటరమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పిఆర్టియు నాయకులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు బందు మిత్రులు శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించి బొకేలను అందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ లెక్కలు మాస్టారుగా వందలాదిమంది విద్యార్థులను తీర్చి దిద్ది నేడు ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లడానికి కృషిచేసి నందుకుగాను ప్రభుత్వము జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి అవార్డును అందజేయడం జరిగిందని అన్నారు. మిగిలిన జీవితాన్ని భార్య పిల్లలతో సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ప్రశాంత జీవితాన్ని గడపాలని మనస్ఫూర్తిగా కోరారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజానగరం నియోజకవర్గంలో
# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సీతానగరం మండలంలో 13 మంది లబ్ధిదారులకు మంజూరు**

**ముఖ్య అతిథిగా బత్తుల వెంకటలక్ష్మి**

**తూర్పుగోదావరి/ సీతానగరం జూలై 31సూర్య న్యూస్:** సీతానగరం మండలంలో వివిధ అనారోగ్యాలతో చికిత్స పొందిన పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ (%జవీ=ఖీ%)







సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మండల క్యాంపు కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకట లక్ష్మి ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు చెక్కుల ను అందజేశారు. ఈ చెక్కులు రాజా నగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫారసు మేరకు ప్రభుత్వం మంజూరు చేసింది. లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి కాటవరం గ్రామానికి చెందిన బొల్లి శ్రీలక్ష్మి కి రూ. 1,40,798/-ముగ్గళ్ల గ్రామానికి చెందిన కూచిపూడి ఉమాదేవి కి రూ. 1,18,013/-కూనవరం గ్రామానికి చెందిన మద్దిరెడ్డి అయ్యప్ప కి రూ. 1,00,000/-అదే గ్రామానికి చెందిన ముత్యం రాము గారికి రూ. 50,000/-నందూరి ఏడుకొండలు కి రూ. 65,904/-రావూరి రాము కి రూ. 50,011/- తలాబత్తుల విజయ దుర్గ కి రూ. 94,158/- చినకొండేపూడి గ్రామానికి చెందిన పెరవలి శ్రీనివాస్ కుమార్ కి రూ. 40,918రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఉందుర్తి హరీష్ కి రూ. 36,084/-బొబ్బిల్లంక గ్రామానికి చెందిన గుత్తుల శాంతి సిరిశా దేవి కి రూ. 23,400/-చినకొండేపూడికి చెందిన చిడిపి సుబ్బారావు కి రూ. 20,524/-సీతానగరం గ్రామానికి చెందిన పెంటా రజిత సునీత భవాని కి రూ. 18,000/-చినకొండేపూడికి చెందిన దుగ్గిరాల అనంతలక్ష్మి కి రూ. 15,000/- మంజూరయ్యాయి. సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టే నాయకుడే నిజమైన నాయకుడు
# మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**హొళగుంద జూలై 31 సూర్య న్యూస్:** మండలంలో నెరణికీ,నెరణికి తాండా,కొత్తపేట గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నేరణికీ, నెరణికి తండా, కొత్త పేట గ్రామంలోని 63,64,65 బూత్‌ల పరిధిలో పలు కాలనీల్లో టీడీపీ నాయకులు విస్తృత పర్యటన చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. గత ఏడాది టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు,అమలైన సంక్షేమ పథకాల వివరాలు ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని యాప్ లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వీరనగౌడ్,కోగిలతోట జాకీర్,ముల్లా మోయిన్,రాజా,హుస్సేన్ పీర,బి. రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ**

**యాడికి జులై 31 సూర్య న్యూస్:** జిల్లా 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ పిలుపునిచ్చారు మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో సిపిఐ పార్టీ నాయకులు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వెంకట రాముడు యాదవ్, జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల క్రితమే భారతీయులను బ్రిటీష్ బానిసత్వం నుండి విముక్తి కలిగించాలని, కుల వివక్ష, మతం, మూఢ విశ్వాసాలను, నిరక్షరాస్యతను పారదోలేందుకు వీరోచిత పోరాటాలు నడిపిన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ 1925 డిసెంబరు 26న కాన్పూర్ లో ఆవిర్భావం రోజు నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం, సోషలిజం స్థాపన, కష్ట జీవుల రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగిన, సాగుతున్న ఏకైక రాజకీయ పార్టీ. భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో అనేక ప్రజాహిత చట్టాలైన భూసంస్కరణ చట్టం, రాజాభరణాల రద్దు. వెట్టిచాకిరి విముక్తి, జమీందారీ, జాగీర్దారి విధానాల రద్దు, బ్యాంకుల జాతీయం, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు లాంటి అనేక చట్టాలు రావడంలో కీలక పాత్ర పోషించింది సిపిఐ, సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి నిజాం నవాబుల



దుష్ట పాలన నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ, నిత్యం ప్రజల పక్షాన నిలబడి, కార్మికుల, కర్షకుల, కష్టజీవుల సమస్యలపై ఎనలేని పోరాటాలు చేస్తున్నది. అనంతపురం జిల్లాలో కరువు నివారణ, సాగునీరు, త్రాగునీరు సాధించడం కోసం కోసం అనేక నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన పార్టీ సిపిఐ,అనంత పురం జిల్లాలో ఉద్యోగ, కార్మిక సమస్యల సాధన, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు, శాశ్వత పని ఉన్నచోట శాశ్వత ఉద్యోగాల కల్పన, రైతులు పండించినపంటల గిట్టుబాటు ధరలకు ప్రత్యేక చట్టం, వ్యవసాయ రుణాల రద్దు, మహిళా సాధికారత, మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాల నిర్మూలన, విద్యారంగ సమస్యల పరిష్కారం, నిరుద్యోగ భృతి, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన తదితర సమస్యల పై పై అనునిత్యం పోరాటం కొనసాగిస్తున్న సిపిఐ , జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగర్ లో, రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్న నేపథ్యంలో భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకొని ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీసేందుకు, ప్రజాందోళనలకు ప్రజలను సమాయత్తం చేసేందుకు అనంతపురం జిల్లా సిపిఐ 25వ మహాసభలు ఆగస్టు 12,13 తేదీలలో అనంతపురంలో జరగనున్న జిల్లామహాసభలను వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి వడ్డెరాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ నాయకులు గరిడి శివన్న నబి రసూల్ పాల్గొన్నారు.

## అనంతరాజుపేట పంచాయతీలో గ్రామాధికారి
# విద్యుత్ లైన్ మెన్ కరువు

**ఎంపీటీసీ బండారు మల్లికార్జున**

**రైల్వే కోడూరు జూలై 31 సూర్య న్యూస్:** మండల పరిధిలోని స్థానిక మేజర్ పంచాయతీ అయినా అనంతరాజుపేట లో గత ఒక సంవత్సరం నుండి విలేజ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్, విద్యుత్ లైన్ మెన్ లేక అనంతరాజుపేట గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని



ఎంపీటీసీ బండారు మల్లికార్జున ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ విద్యుత్ లైన్మెన్ లేకపోవడంతో ఇటీవల కురిసిన అకాల వర్షానికి చాలాచోట్ల విద్యుత్ లైన్లు తెగిపోవడం ఉన్నట్టుండి విద్యుత్ ఆగిపోవడం ఇలా పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని లైన్మెన్ ఉంటే ఇటువంటి సమస్యలు తలెత్తవని ఉన్న లైన్మెన్ కాస్త మరోచోటికి బదిలీ చేయడంతో మేజర్ పంచాయతీ అయినా అనంతరాజుపేట లో విద్యుత్ లైన్మెన్ కరువడం చాలా ఇబ్బందికరంగా ఉండడం చేత విద్యుత్ శాఖ అధికారులు సత్వరం స్పందించి అనంతరాజుపేట కు విద్యుత్ లైన్మెన్ ను నియమించాలని ఆయన అధికారులను కోరుతూ అలాగే గత ఒక సంవత్సరం నుండి రెగ్యులర్ విలేజ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేక ప్రజలు చాలా అవస్థలు పాలవుతున్నారని కారణం ఇన్చార్జి గా ఉన్నటువంటి వీఆర్వో విధులు సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ ఇంచార్జ్ విఆర్ఓ కావడంతో అనంతరాజుపేట పంచాయతీకి పని ఉన్నప్పుడు రావడం చేత ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అనంతరాజుపేట సమస్యను గుర్తించి వీలైనంత త్వరగా రెగ్యులర్ విఆర్ఓ ను నియమించి అనంతరాజుపేట గ్రామస్తుల ఇబ్బందులను స్వస్తి పలికే విధంగా చర్యలు చేపట్టాలని ఈ ప్రకటనలో ఎంపీటీసీ బండారు మల్లికార్జున అధికారులను కోరారు.

## ప్రశాంత వాతావరణం లో ఓటు హక్కును
# వినియోగించుకోవాలి

**: అర్బన్ సీఐ చాంద్ బాషా**

**పులివెందుల టౌన్ జులై 31సూర్య న్యూస్:** రాబోవు జడ్పీటిసి ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ తమ ఓటు హక్కును ప్రశాంత



వాతావరణంలో వినియోగించుకోవాలని అర్బన్ సి చాంద్ బాషా తెలిపారు. పులివెందుల జడ్పీటిసి ఉప ఎన్నిక సందర్భంగా సీఐ చాంద్ బాషా తన సిబ్బందితో కలిసి ఈ. కొత్తపల్లి, ఎర్రబల్లి, నల్లపురెడ్డి పల్లి గ్రామంలో ప్రజలతో సమావేశమై రాబోవు జడ్పీటిసి ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలని తెలిపారు. అలాగే నాటుసారా, బెల్టు షాపులు మరియు మట్కా జూదము వంటి ఆసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా ఉండాలని వీటిని ఎవరైనా అతిక్రమించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండరాదని సభలు సమావేశాలు జరపరాదని తెలియజేశారు.

# రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు

**- ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**హంద్రీనీవా హెచ్ఎన్ఎస్ ఎబిసి కాలువ ద్వారా నీటి విడుదల**

**ఆలూరు (రూరల్) జూలై 31 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని అందుకే రైతుల పక్షాన ఉంటూ హంద్రీనీవా హెచ్ఎన్ఎస్ ఏబీసీ కాలువ ద్వారా





నీటి విడుదలకు ఆయన కృషి చేశారని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ మరియు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు ఆలూరు తాలూకా లోని హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్ నుండి కొత్తగా ఏర్పాటు చేసిన తూము ద్వారా రైతులకు నీటిని విడుదల చేశారు. ఈ తూము ద్వారా నీరు విడుదల చేయటం తో ఆలూరు నియోజక వర్గంలోని చిప్పగిరి హాలహరి ఆలూరు మూడు మండలాలకు చెందిన రైతులకు వ్యవసాయం కోసం నీరు పుష్కలంగా అందజేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్బిసి ఈఈ వెంకటరమణ, హంద్రీనీవా ఈఈ శ్రీనివాస నాయక్, డిఈ చంద్రశేఖర్, డీసి చైర్మన్ కిష్టప్ప, డబ్ల్యూఏ ప్రెసిడెంట్ లో అలాగే ఆలూరు నియోజకవర్గం లోని ప్రజలు కార్యకర్తలు గుంతకల్లు నియోజకవర్గం చెందిన ముఖ్య నాయకులు తెదేపాకూటమి ప్రజాప్రతినిధులు తెలుగు యువత ఐటీడీపీ టీఎన్ఎస్ఎఫ్ టిఎన్టియుసి టిడిపి సోషల్ మీడియా ప్రతినిధులు మండలంలోని వివిధ హొదాలలో ఉన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజానగరంలో ఘనంగా సామూహిక సీమంతం

**రొటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఆధ్వర్యంలో వేడుకముఖ్య అతిథిగాబత్తుల వెంకటలక్ష్మి**

**తూర్పుగోదావరి /రాజానగరంజూలై 31సూర్య న్యూస్:** రొటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఆధ్వర్యంలో మంగళవారం రాజానగరంలోని మాధవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సామూహిక సీమంత వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా సుమారు 2వేల మంది గర్భిణీ స్త్రీలు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి చేతికి పసుపు, కుంకుమ రాస్తూ, పూలు, పళ్ళు, గాజులు, జాకెట్ ముక్కలను వెంకటలక్ష్మి గారి చేతుల మీదుగా అందజేశారు. సంప్రదాయ పద్ధతిలో జరిగిన ఈ సీమంత వేడుకలు స్నేహపూర్వక వాతావరణాన్ని తలపింపజేశాయి. అనంతరం వెంకటలక్ష్మి గారిని






రొటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించి, శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు. వేడుకల అనంతరం విందు భోజనం కూడా ఏర్పాటు చేశారు. రొటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని హాజరైన వారంతా అభినందించారు.

# గోదావరి త్రాగునీరు నిలిచిన ప్రాంతాల్లో బీజేపీ నాయకుల పరిశీలన

**ఆధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన రొంగల గోపీశ్రీనివాస్**

**రాజమహేంద్రవరం జూలై 31సూర్య న్యూస్:** రూరల్ కాతేరు,రాయుడుపాకల, కొంతమూరు, కొలమూరు, లాలాచెరువు ప్రాంతాలకు గత వారం రోజులుగా గోదావరి త్రాగునీరు సరఫరా నిలిచిపోవడంపై బీజేపీ నాయకులు మంగళవారం రంగంలోకి దిగారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్, రూరల్ కో కన్వీనర్ యానాపు ఏసు నేతృత్వంలో బీజేపీ ప్రతినిధి బృందం చాగల్నాడు రక్షిత త్రాగునీటి పథక కేంద్రాన్ని సందర్శించి, పరికరాలు, లిఫ్ట్ మోటార్ల పరిస్థితిని సమీక్షించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రాగునీరు నిలిచిన విషయమై ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. అయినా ఇప్పటివరకు అధికారులు సరైన సమాచారం ఇవ్వడం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిఫ్ట్ మోటార్లు వరుసగా ఫెయిల్ అవుతున్నాయని, లీకేజీల కారణంగా మరమ్మతులు జరుగుతున్నాయని అధికారులు





చెబుతున్నారు. కానీ పునరుద్ధరణ పనులపై నిరంతర పర్యవేక్షణ లేకపోవడమే సమస్యను పెంచుతోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ఏమాత్రం క్షమించదగినది కాదు" అని గోపీశ్రీనివాస్ హెచ్చరించారు. ప్రజలకు తక్షణమే త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం ప్రజా సమస్యలను బాధ్యతగా తీసుకుని అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించాలి. బీజేపీ ప్రజల పక్షాన నిలబడి అన్ని వేదికలపై ఫిర్యాదు చేస్తుంది. సమస్య పరిష్కారం వరకు పోరాటం కొనసాగుతుందిఅని వారు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో బీజేపీ మండల అధ్యక్షులు నాగల శివ, నాయకులు మట్టా నాగబాబు, కండెల్ల సురేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.